# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 14, మార్చి 2024 | 16 పేజీలు




## పదవ తరగతి పరీక్షలకు... పకడ్బందీ ఏర్పాట్లు

16లో...

16 పేజీలో

- పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు

-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో



## మల్హార్ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం..

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- ఐటీ, పరిశ్రమలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

వివరాలు 2 లో..

**మల్హార్‌రావు, ప్రభాతవార్త**
మల్హార్‌రావు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు మల్హార్‌రావు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపనలు, ప్రారంభోత్స వాలను చేశారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారిగా మండలానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మంత్రి శ్రీధర్‌బాబుకు ఘన స్వాగతం పలికారు. మంత్రి పర్యటనలో భాగంగా మండలకేంద్రమైన తాడిచర్లలో నూతనంగా 65లక్షల వ్యయంతో నిర్మించిన తాసీల్దార్ కార్యాలయాన్ని, మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూరిభా వసతి గృహంలో 3కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అదేవిధంగా తాడిచర్ల, మల్లారం గ్రామాలలో 30లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఆరోగ్య సబ్‌సెంటర్లు, 15లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వైద్యాధికారి వసతి గృహ మునకు 25లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గ్రంధాలయ భవనానికి, 40లక్షల



## ఓరుగల్లు బిఆర్ఎస్'లో కల్లోలం

- -ఆరూరి అటా...ఇటా...
- -పార్లమెంట్ ఎన్నికల వేళ కారు పార్టీలో కల్లోలం
- -ఆరూరి వర్సస్ కడియం మధ్య ఎంపీ టికెట్ లొల్లి
- -ఆచి తూచి అడుగులు వేస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:**
పార్లమెంట్ ఎన్నికల వేళ ఓరుగల్లు కారు పార్టీలో కల్లోలం.. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మరియు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య గత కొన్ని రోజులుగా వరంగల్ ఎంపీ టికెట్ విషయంలో ముసలం మొదలైంది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుతూరు కడియం కావ్య వైపు బిఆర్ఎస్ ఆధిష్టానం ఎంపీ టికెట్ విషయంలో మొగ్గ చూపుతుందన్న విషయం ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చ జరిగిన విషయం విధితమే. ఈ ప్రచార నేపథ్యంలోనే

2 పేజీలో



## బీఆర్ఎస్ అభ్యర్థిగా... కడియం కావ్య

### వరంగల్ ఎంపీ స్థానంపై వీడిన ఉత్కంఠ

**వరంగల్, ప్రభాతవార్త :** వరంగల్ పార్లమెంట్ స్థానంపై నెలకొన్న ఉత్కంఠ తెరపడింది. ఎట్టకేలకు బీఆర్ఎస్ అధిష్ఠానం మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను ప్రకటించింది. ఈ స్థానం కోసం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆశించగా, బుధవారం సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వరంగల్ నుంచి పోటీ చేసేందుకు అరూరి విముఖత వ్యక్తం చేయడంతో కడియం కావ్యను

2వపేజీలో



## పెంబర్తి వద్ద ఉద్రిక్తత..?

16 పేజీలో

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను బుజ్జగించేందుకు హైదరాబాద్‌కు తీసుకవెళ్లుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వాహనాన్ని బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్న సంఘటన జనగామ జిల్లా పెంబర్తి కమాన్ వద్ద బుధవారం నెలకొంది. కొద్దిరోజులుగా బీఆర్ఎస్ పార్టీ నేతల తీరుతో తీవ్ర అసంతృప్తితో

- హైడ్రామా మధ్య కెసిఆర్ సమీక్షకు ఆరూరి రమేష్
- - దయాకర్‌రావు వాహనం అడ్డుకున్న బీజేపీ కార్యకర్తలు
- - బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్యతోపులాటతో ఉద్రిక్తత
- -మాజీ ఎమ్మెల్యే ఆరూరిని తీసుకెళ్లుతుండగా ఘటన
- - వాహనం నుంచి బయటకు లాగిన బీజేపీ కార్యకర్తలు
- - మనసుమార్చుకున్న ఆరూరి
- -బీఆర్ఎస్‌లో కొనసాగుతానని నిర్ణయం..!



2లో..

## బీజేపీ మహబూబాబాద్ ఎంపీ... అభ్యర్థిగా సీతారాంనాయక్



### పెండింగ్‌లో వరంగల్

**వరంగల్, ప్రభాతవార్త :** మహబూబాబాద్ బీజేపీ అభ్యర్థిగా అజ్మీరా సీతారామ్ నాయక్‌ను ప్రకటించారు. బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల తొలి జాబితాను బుధవారం విడుదల జేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది మంది ఉన్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారామ్‌నాయక్‌ను బీజేపీ అభ్యర్థిగా ప్రకటించగా, వరంగల్ ఎంపీ అభ్యర్థిని పెండింగ్‌లో పెట్టారు. ఇప్పటికే ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా సిటింగ్ ఎంపీ మాలోతు కవిత, కాంగ్రెస్

# ఓరుగల్లు బిఆర్ఎస్‌లో కల్లోలం

మొదటి పేజీ తరువాయి :

బిఆర్ఎస్ నుండి వరంగల్ ఎంపీ టికెట్ ఆశించిన ఆరూరి రమేష్ బిజెపిలోకి వెళుతారనే ప్రచారం జోరందుకుంది.ఇటీవలనే ఆరూరి రమేష్ బిజెపి అగ్రనేత అమిత్ షాను కలవడం టికెట్ ఖరారు చేసుకోవడం వెంటవెంటనే జరిగిపోగా బుధవారం హన్మకొండ ప్రశాంత్ నగర్‌లోని తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించగా అంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బిఆర్ఎస్ రాష్ట్రనేత నాగుర్ల వెంకటేశ్వర్లు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నేతలతో వచ్చి ఆరూరి రమేష్‌ను కారులో ఎక్కించుకొని హైదరాబాద్‌కు తరలిస్తూండగా జనగామలో బిజెపి కార్యకర్తలు అడ్డుకోవడం ఆరూరి రమేష్‌ను వాహనం నుండి లాగడం తోపులాట జరగడంతో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేస్ షార్ట్ చినగడం మాజీ మంత్రి ఎర్రబెల్లిపై బిజెపి కార్యకర్తలు తిరగబడడం మాజీ మంత్రి ఎర్రబెల్లికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం పోలీసులు జోక్యం చేసుకోవడంతో గొడవ సద్దుమనిగింది.నేరుగా ఆరూరిని ఎర్రబెల్లి బృందం కేసీఆర్ నివాసానికి తీసుకెళ్లడం ఆరూరితో కేసీఆర్ చర్చలు జరపడంతో ఆరూరి రమేష్ తాను బిఆర్ఎస్‌లో కొనసాగుతానని పత్రిక ముఖంగా చెప్పడం రోజంతా హైడ్రామా జరిగింది.కాగా బిఆర్ఎస్ అధిష్టానం కడియం కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ ప్రకటిస్తే ఆరూరి పార్టీలో ఉంటాడా ?లేక కమలం పార్టీలోకి పోతాడా? అనే చర్చ జిల్లా వ్యాప్తంగా కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సంచలం సృష్టించింది.కాగా కడియం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరూరి ఈ గట్టునుంటరా...? ఆ గట్టునుంటారా?నేడో రేపో తెలనుంది.

## మల్హర్ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం..

మొదటి పేజీ తరువాయి :



వ్యయంతో నిర్మిస్తున్న మోటాప్రైపై కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ కార్య క్రమాన్ని నిర్వ హించారు. కాపురం భూనిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీలో నాలుగు కోట్ల వ్యయంతో నిర్మించిన వివిధ భవనాలు, 60లక్షల వ్యయంతో విద్యుత్ ఆధునీకరణ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయంలో వెనుకబడిన అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని, మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎంపిపి చింతపల్లి మలహల్ రావు, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, తాసీల్దార్ రవికుమార్, జిల్లా ఎస్పీ సెల అధ్యక్షుడు దండు రమేష్, అదనపు ఎస్పీ నరేష్, కాటారం, భూపాలపల్లి డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, కాటారం, మహాదేవపూర్ సిఐలు నాగార్జున రావు, రాజేశ్వరరావు, కొయ్యూరు, కాటారం, మహాముత్తారం ఎస్సైలు వడ్లకొండ నరేష్, మ్యాక అభినవ్, మహేందర్ కుమార్ యాదవ్ ఆధ్వ ర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్య

మొదటి పేజీ తరువాయి :

గా కడియం కావ్యను ప్రకటించారని ప్రచారం జరుగుతుంది. అలాగే కడియ శ్రీహరి కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారని, ఆయన వరంగల్ కాంగ్రెస్ లోక్‌సభ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జోరుగా జరిగింది. ఈ క్రమంలో ఆయన బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేకు రాజీనామా చేస్తారని.. ఇక్కడ జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన కూతురు కడయం కావ్యకు టికెట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ అధిష్టానం హామీ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఎన్నో ట్విస్టులు. పరిణామాలు చోటు చేసున్నాయి. చివరకు కడయం కావ్యకు వరంగల్ బీఆర్ఎస్ లోకసభ అభ్యర్థిగా ప్రకటించడంతో అన్ని పరిణామాలకు ఫుల్‌స్టాప్ పడినట్లయింది.

## బీజేపీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థిగా సీతారాంనాయక్

మొదటి పేజీ తరువాయి :

ఈ క్రమంలో మహబూబాబాద్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారామ్‌నాయక్‌ను బీజేపీ అభ్యర్థిగా ప్రకటించగా, వరంగల్ ఎంపీ అభ్యర్థిని పెండింగ్‌లో పెట్టారు. ఇప్పటికే ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా సిటింగ్ ఎంపీ మాలోతు కవిత, కాంగ్రెస్ నుంచి బలరామ్‌నాయక్‌ను ప్రకటించారు. కాగా, సీతారామ్‌నాయక్ బీఆర్ఎస్‌కు ఇటీవల రాజీనామా చేసి బీజేపీ చేరారు.

## పరీక్షా ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేసన్ సహకారంతో సమకూర్చిన పరీక్షా ప్యాడ్స్, పెన్నులు, వివేకానంత పుస్తకాలును సామాజిక కార్యకర్త దబ్బెటి శేఖర్ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు.

## పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్,మార్చి13,ప్రభాతవార్త

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోలీస్, రెవెన్యూ, ఎన్నికల విభాగం సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు. జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణలో పోలీసుల పాత్ర కీలకంగా ఉంటుందని అందురు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఈవీఎంల తరలింపులో ఆర్మ్డ్ ఫోర్స్ తదితర పోలీస్ విభాగాల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని ప్రతి ఒక్క ఉద్యోగి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కిందకు వస్తారని అందుకు అనుగుణంగా ఎన్నికల సంఘం సూచనలు ఆదేశాల మేరకు అందరు విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, అడిషనల్ ఎస్పి చెన్నయ్య, ఆర్డీవోలు అలివేలు, నర్సింహరావు, డిఎస్పిలు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలి

వరంగల్ కలెక్టరేట్, మార్చి 13 ప్రభాతవార్త :




జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు బుధవారం వరంగల్‌లోని ఐఎంఏ హాల్‌లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిదులకు ఎన్నికల సంఘం నియమ నిబంధనలు లోబడి ఎంసీసీ, ఎంసీఎంసీ, సోషల్‌మీడియా తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. త్వరలో జరిగే లోకసభ ఎన్నికలలో ఎంసీసీ ఎంసీఎంసీ పెయిడ్‌న్యూస్‌సోషల్ మీడియా అంశాలపై మాస్టర్‌ట్రైనర్లు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా నోడల్ అధికారి ఆయుబ్‌అలీ, జిల్లా యంసీసీ నోడల్ అధికారి బాలకృష్ణ, ఎంసీఎంసీ సభ్యులు ఫీల్డ్ పబ్లిసిటి ఆఫీసర్ శ్రీధర్, మెండు రవీందర్ మాస్టర్ ట్రైనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

### జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్

పోచమ్మ మైదాన్, మార్చి 13, ప్రభాతవార్త



వరంగల్ నగరంలోని కొత్తవాడ ప్రాంత పరిధిలోని గోపాలస్వామి గుడి వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ముందు బుధవారం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్ నేతృత్వంలో జిల్లా పద్మశాలి సంఘాల ప్రతినిధులతో కలిసి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్ మాట్లాడుతూ పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయమన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే కార్పొరేషన్ల ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇందుకు జిల్లా పద్మశాలి సంఘాల పక్షాన సిఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ వద్నాల నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, గౌరవాధ్యక్షులు గుండేటి నరేంద్ర కుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆనంద్, రాజగోపాల్, కుమార స్వామి, పెద్ద సంఘాల చేనేత కార్మికులు, మహిళలు, రాష్ట్ర విద్యావిభాగం అధ్యక్షులు వంగరి సూర్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా సోమలక్ష్మి నియామకం

పోచమ్మ మైదాన్, మార్చి 13, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా వరంగల్ జిల్లాకు చెందిన సోమ లక్ష్మిని నియ మించారు. మొట్ట మొదటి సారిగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా సోమలక్ష్మి నియమకాన్ని ఖరారు చేస్తూ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ నవీన్ కుమార్, పట్టెం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా తనపై నమ్మకంతో గత శాసన సభ ఎన్నికల్లో కష్టపడి పని చేసినందుకు గాను అలాగే తన నియామకానికి సహకరించిన అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ, మురళీధర్‌రావులకు తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పట్టెం నవీన్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గుడుంబా పట్టివేత



*వాజేడు, మార్చి 13, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని కృష్ణాపురం జాతీయ రహదారి పై పేరూరు పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా, ఛతీష్ఘడ్ నుండి నిషేధిత నాటు సారాను తీసుకొస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. పేరూరు ఎస్ఐ గొర్ల రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... ఛతీష్ఘడ్ రాష్ట్రం నుండి వాజేడుకు గత కొంత కాలంగా ప్రభుత్వం నిషేధించిన నాటు సారాయిని

తక్కువ రేటుకు కొని ఎక్కువ రేటుకు అమ్ముతున్న మాడుగుల ముసలయ్య , కోగిల వెంకటేష్లు బుధవారం వాహన తనిఖీలలో పట్టుబడినట్లు తెలిపారు. వీరి వద్ద నుండి 22 లీటర్ల నాటు సారాయిని మరియు హోండా షైన్ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో ఆర్టీసీ వరంగల్ టు డిపో డ్రైవర్ మృతి

## -విషాదంలో వరంగల్ టూ డిపో కార్మికులు

*ప్రభాతవార్త-బాలసముద్రం:*
ఆర్టీసీ వరంగల్ టు డిపోకు చెందిన టీమ్ డ్రైవర్ మేర్గు సంపత్, స్టాఫ్ నెంబర్ 653553 గారు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మణించడం డిపోలోని యావత్ కార్మిక వర్గం దిగ్భ్రాంతికి గురైందని నేషనల్ మజ్దూర్ యూనియన్ వరంగల్ రీజినల్ కార్యదర్శి యాకస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇటీవలే నర్సంపేట డిపో నుండి వరంగల్ టు డిపోకు బదిలీ పై వచ్చారని సంపత్ అకాల మరణంతో ఇటు వరంగల్ టు డిపోలోను అటు నర్సంపేట డిపోలోను విషాదచాయలు అలుముకున్నాయని అన్నారు.మేర్గు సంపత్ టీమ్ డ్రైవర్‌గా తన విధులు సక్రమంగా చేసేవాడని అటువంటి వ్యక్తి అకాల మరణానికి గురి కావడంతో యావత్ కార్మిక వర్గం శోకసముద్రంలో మునిగిపోయిందని అన్నారు.వారి కుటుంబ సభ్యులకు ఎన్ఎంయు తరపున తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని,అలాగే అతని కుటుంబ సభ్యులకు ఆర్టీసీ నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందే విధంగా తన వంతు సహకారాన్ని అందిస్తానని ఏకస్వామి ప్రభాతవార్తకు తెలియజేశారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో స్వీట్ హౌస్ దగ్ధం

## - రూ.5లక్షల మేర ఆస్తినష్టం



*వరంగల్ కలెక్టరేట్, మార్చి 13 ప్రభాతవార్త :*
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని స్వాగత్ స్వీట్‌హౌస్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కొత్తవాడలోని వాసవికాలనీలో గల స్వాగత్ స్వీట్‌హౌస్‌లో ఒక్కసారిగా పొగతోకూడిన మంటలు బయటకు కనిపించడంతో అక్కడ ఉన్నటువంటి స్థానికులు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అయినా మంటలు అదుపులోకి రాక చెలరేగడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి.రవీందర్ మాట్లాడుతూ స్విచ్ బోర్డునుంచి ఏసీలకు వెళ్లే వైరు షార్ట్‌సర్క్యూట్ కావడంతో మటలు చెలరేగాయని, దాదాపు 5లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు తెలిపారు. వేసవికాలం ప్రారంభం అయ్యినందున నగరప్రజలు కరెంటు విషయంలో, ఏసీలు ఉన్న వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఘటనలో పి.సురేందర్(డీఓబీ), ఎం.గణేష్(ఎల్ఎఫ్), వై.రాజేందర్(ఎస్ఎం), కె.రవి(హెచ్చి) అగ్నిమాపక సిబ్బంది సేవలు అందించారు.

# మహిళ కార్పోరేటర్లకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు



*వరంగల్ కార్పోరేషన్, మార్చి 13 ప్రభాతవార్త :*
మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బల్దియా ఇండోర్‌స్టేడియంలో బుధవారం మహిళా కార్పోరేటర్లకు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించినట్లు బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేయర్, కమిషనర్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళా కార్పోరేటర్లకు మహిళ ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమంలో భాగంగా బుధవారం మహిళా కార్పోరేటర్లకు క్యారమ్స్ సింగిల్స్, డబుల్స్, మ్యూజికల్ చైర్, లెమన్‌స్పూన్ చెస్, టగ్ ఆఫ్ వార్, రంగోలి, బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే వివిధ క్రీడాంశాలలో గెలుపొందిన విజేతల వివరాలను అదనపు కమిషనర్ తెలియచేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రవి, కోచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాలు అందించిన కేయూ వీసీ

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 13 ప్రభాతవార్త :*
కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ ఇద్దరికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందించారు. వీరిలో గడ్డం నరేష్‌కు క్లర్క్ కం టైపిస్ట్‌గా, విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ఖమ్మంకు పోస్టింగ్ ఇచ్చారు. మరొక ఉద్యోగి జంగా కార్తిక్ యాదవ్‌కు విశ్వవిద్యాలయాల ఇంజనీరింగ్ కళాశాల, కొత్తగూడెంకు ఆఫీస్ సబార్డినేట్‌గా పోస్టింగ్ ఇచ్చారు. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల, కొత్తగూడెంకు ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్న గడ్డం నరేందర్ డిసెంబరు 2021లో మృతిచెందడంతో కారుణ్య నియామకాన్ని ఆయన కుమారుడైన నరేష్‌కు కల్పించారు. అదేవిధంగా జంతుశాస్త్ర విభాగంలో సెక్యూరిటి గార్డుగా పనిచేస్తూ అక్టోబర్ 2023లో మృతిచెందిన జంగా రాజేంద్రప్రసాద్‌కుమారుడైన కార్తిక్ యాదవ్‌ను కారుణ్య నియామకం చేశారు. విధులను సక్రమంగా నిర్వహించాలని రిజిస్ట్రార్ మల్లారెడ్డి నూతనంగా నియామకం పొందిన ఉద్యోగులకు తెలిపారు. కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# గంజాయి కేసులో నలుగురికి జైలుశిక్ష

*గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త*
గంజాయి అక్రమ రవాణా కేసులో నలుగురు నిందితులకు మహబూబాబాద్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి చంద్రశేఖరప్రసాద్ జైలుశిక్ష విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించినట్లు గూడూరు ఎస్ఐ సిహెచ్ నగేష్ తెలిపారు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి గూడూరు పోలీస్‌స్టేషన్‌లో 2021లో ఖానాపురం మండలం బుధరావుపేటకు చెందిన షేక్ ఇస్మాయిల్, గూడూరు మండలం కోబల్‌తండాకు చెందిన ధరంసోతు శ్రీను, హోముతండాకు చెందిన దారావత్ కిరణ్‌కుమార్, దుగ్గొండి మండలం చాపలబండ గ్రామానికి చెందిన పల్లకొండ సాంబమూర్తిలపై కేసు నమోదు చేసారని, కాగా బుధవారం మహబూబాబాద్ జిల్లా కోర్టులో తుది తీర్పు వెలువడగా ఈ నలుగురు నిందితులకు ఒక్కొక్కరికి 20 సంవత్సరాల జైలుశిక్ష, రూ.లక్ష చొప్పున జరిమానా విధిస్తూ జడ్జి చంద్రశేఖరప్రసాద్ తీరు ్ప చెప్పినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఏసీపీ నందీరాంనాయక్‌ను కలిసిన ఐఎన్‌టీయుసీ నూతన కమిటీ

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 13 ప్రభాతవార్త :*



ఏసీపీ నందీరాం నాయక్‌ను ఐఎన్‌టీయుసీ జిల్లా నూతన కమిటీ జిల్లానాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు పుల్ల రమేష్, ఐఎన్‌టీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశం రవియాదవ్, సలహాదారులు ఏకు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదివితే విజయం మీదే

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అండర్ కిషోర్ ఝా

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*




విద్యార్థులు లక్ష్యంతో చదివితే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించగలరని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.హసన్‌పర్తి పోలీసుల ఆద్వర్యంలో 10వ తరగతి తుది పరీక్షలకు హాజరవుతున్న ప్రభుత్వ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లతో పాటు పరీక్షకు అవసరమైన సామాగ్రిని పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పరీక్షలు అనగానే విద్యార్థులు కంగారు పడవద్దని,పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించాలంటే ప్రణాళికబద్దంగా చదవాల్సి ఉంటుందని,ముఖ్యంగా చదువు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే పరీక్షల్లో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ తిరుమల్, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్ సురేష్, మండల విద్యాధికారితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




# 16 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు చరిత్రాత్మక నిర్ణయం....!

*కాళేశ్వరం(మహాదేవపూర్), మార్చి 13, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు 16 కొత్త కార్పొరేషన్ ల ఏర్పాటుపై మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రివర్గం నిర్ణయం ప్రకారం అత్యంత వెనుకబడిన బీసీ వర్గాలైన ముదిరాజ్ కార్పొరేషన్, యాదవ (కుర్మ) కార్పొరేషన్, మున్నూరు కాపు, పద్మశాలి, పెరక (పురగిరి క్షత్రియ), లింగయాత్, మేర, గంగాపుత్ర కార్పొరేషన్లే కాకుండా ఆర్యవైశ్య, రెడ్డి, మాదిగ ఉపకులాలకు, మాలల ఉపకులాలకు, కొమురం భీం ఆదివాసి, సంత్ సేవాలాల్ లంబాడి, ఏకలవ్య (ఎరుక) సామాజిక వర్గాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తు తీర్మానం చేయడం శభ పరిణామం అన్నారు. అలగే సోమవారం భద్రాచలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చట్టబద్ధత కల్పిస్తూ మంగళవారం కేబినెట్లో తీర్మానం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గాను 22.500 కోట్లను కేటాయిస్తూ మంత్రివర్గం తీర్మానించడం శుభ పరిణామం అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి అవినీతి పైరవీలకు తావు లేకుండా అర్హులైన పేదవాళ్ళందరికి ఈ పథకం వర్తించేలా లబ్దిదారులను గ్రామసభల్లోనే ఎంపిక చేయాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. 2008 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు మినిమం పే స్కేల్ (టైం స్కే స్కేల్) ఇచ్చి వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే అర్హులైన పేద వారందరికి తెల్ల రేషన్



కార్డులను ఇవ్వాలని తీర్మానించడం గొప్ప విషయం అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన పేద వారందరికి తెల్ల రేషన్ కార్డులను కూడా ఇవ్వలేకపోయిందని అన్నారు. గత ప్రభుత్వాలన్నీ బీసీలను ఓటు బ్యాంకులుగానే చూశాయని, బీసీల అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదు కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎన్నికల హామీలో భాగంగా అన్ని గ్యారంటీ హామీలను అమలుపరిచి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా అభివృద్ధి పథంలో దూసుకుపోతూ వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజామోదం కోసం ముందు వరుసలో నిలబడిందని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ పేర్కొన్నారు.

## నర్సరీ పనులను సందర్శించిన జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి

*కాటారం, మార్చి 13, ప్రభాతవార్త*



మండలంలోని వాటర్ హార్వెస్టింగ్ పాండ్స్, నర్సరి పనులను అధనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసుమతి సందర్శించారు. బుధవారం కాటారం మండలంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసుమతి కాటారం మండలం కొత్తపల్లి, నస్తురుపల్లి గ్రామపంచాయతీలో వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పనులు సందర్శించి కొలతల ప్రకారం పని చేస్తే 272 రూపాయలు వస్తాయని తెలిపారు కూలీలతో మాట్లాడారు. ఎండ ఎక్కువ అవుతుందని ఉదయం 6గం పనికి హాజర్ కావాలని అలగే పని ప్రదేశంలో మంచి నీరు నీడ వసతి గ్రామ పంచాయతీ ద్వారా కల్పించాలని తెలిపారు. కాటారం నర్సరీని పరిశీలించి, పండ్ల మొక్కలు, ఫారెస్ట్ సీడ్స్ నీడనిచ్చే మొక్కలు మొదలైనవి త్వరగా పెట్టించాలని తెలిపారు. అలాగే అన్ని గ్రామపంచాయతి వాటర్ టాంకర్ ద్వారా మొక్కలకి నీరు ప్రతి రోజు అందించి పంచాయతి రాజ్ యాక్ట్ ప్రకారం 85 శాతం బ్రతికి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందు వెంట అదనపు కార్యక్రమ అధికారి వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్, ప్లాంటేషన్ సూపర్ వైజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మునూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయం

**-మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు కొట్టె శ్రీశైలం**

*కాటారం, మార్చి 13, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని మున్నూరు కాపు మండల మాజీ అధ్యక్షులు జిల్లా కమిటీ కొట్టె శ్రీశైలం అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 100 రోజులకే కార్పొరేషన్ ఏర్పాటు చేసి మున్నూరు కాపు కులస్తుల అభివృద్ధికి పడుతుందని నిరూపించింది అన్నారు. కార్పొరేషన్ ద్వారా ఎంతో మంది పేద వర్గాలకు చెందిన మున్నూరు కాపుకులస్తులు బాగుపడే అవకాశం ఉందన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత శాసనసభలోని ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు గలమెత్తినారని దానికి అనుకులంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మునురు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్ బాబు గారికి ముఖ్యమంత్రి గారికి మున్నూరు కాపుకులస్తు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా పోషణ పట్వాడ

**-గర్భిణీ స్త్రీలకు, పిల్ల తల్లులకు అవగాహన కార్యక్రమం**

*మల్హర్‌రావు, మార్చి 13, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల, మల్లారం, వల్లెంకుంట గ్రామాలలో బుధవారం ఐసిడిస్ అధికారుల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషణ పట్వాడ కార్యక్రమంలో భాగంగా అవగాహన నిర్వహించాడం జరిగింది. కార్యక్రమంలో సిడిపిఓ రాధిక మాట్లాడుతూ ఈ నెల 9 నుండి 23 వరకు పోషణ పదవాడా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తలు వివరించారు, అదేవిధంగా అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రపాలు అమృతంతో సమానమని పుట్టిన గంటలోపు పట్టించాలని, శిశువుకు ఆరు నెలల వయసు వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత పాలతోపాటు పోషక ఆహారం అందిం చాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో విద్యతో పాటు పోషకహారం అందించడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని అందరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి, పోషణ అభియాన్ డిపిఎస్ స్వప్న మరియు అంగ న్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.



## సిసి రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న జడ్పిటిసి


*మహాముత్తారం, మార్చి 13, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామపంచాయతీలో సీసీ రోడ్ల ప్రారంభోత్స వంలో బుధవారం జెడ్పిటిసి లింగమల్ల శారద-దుర్గయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సిసి రోడ్లకు రూ. 20 లక్షల నిధులతో మంజూరు చేసినందుకు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిత-తిరుపతి, గ్రామ కమిటీ అధ్యక్షులు సుధాకర్, సమ్మయ్య, ఎల్లయ్య, వెంకటయ్య, గాదె రవీందర్, పిట్టల బాపు, లింగయ్య, వంగ దుర్గయ్య, మంద రాజబాబు, సడవలి, రైతు కమిటీ చైర్మన్ గుంపుల రామయ్య, నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్ బాబు

*కాళేశ్వరం, మార్చి 13, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సమీపంలోని అవుతలి రాష్ట్రం మహారాష్ట్ర సిరువంచలో తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రములు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు కొక్కు ప్రవీణ్ వివాహ వేడుకకు బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయ ఈఓ బదిలీ

*కాళేశ్వరం, మార్చి 13, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం లో గల శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం కార్యనిర్వ హణ అధికారి ఎస్ మహేష్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ ఆలయానికి బదిలి అయ్యారు. కాళేశ్వరం ఈఓ. గా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న మారుతికి బాధ్యతలు అప్పగించారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం

*మహాముత్తారం, మార్చి 13, ప్రభాతవార్త*



మహాముత్తారం నాలుగవ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని అంగన్వాడి నిర్వాహకులు బుధవారం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు తీసుకోవాల్సిన ఆహారం గురించి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో గర్భిణీలు, పిల్లల తల్లిదండ్రులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## కర్ణవేదన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి

*మహాముత్తారం, మార్చి 13, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ రాజబాబు కూతురు కర్ణవేదన కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శారద-దుర్గయ్యలు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపిటిసి రాధా-రాజయ్య, పోలారం మాజీ సర్పంచ్ సరిత-తిరుపతి, గాదె రవీందర్, పిట్టల రాజబాబు, రైతు కమిటి చైర్మన్ గుంపుల రామయ్య, మండల వైస్ ప్రెసిడెంట్ గద్దం రాజబాబు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్ధులు విద్యతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండాలి

**-వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా**

హసన్ పర్తి ప్రభాతవార్త:

విద్యార్ధి స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరు విద్యతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఎర్రగట్టుగుట్ట సమీపంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన పదవ తరగతి విద్యార్ధుల అవగాహన సదస్సుకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన సిపి మాట్లాడుతూ.. విద్యార్ధి దశ జీవితంలో కీలకమైన మలుపు దశ అని, ఈ దశలో విద్యార్ధులు దృఢ సంకల్పాన్ని కలిగి, నిచ్చలమైన మనస్తత్వాన్ని ఏర్పరచుకొని



విద్య పట్ల మక్కువ ఉండాలని సూచించాడు. 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి తండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు ముఖ్యంగా సమాజానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్ధులను కోరారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్ధులకు పరీక్షల పట్ల పూర్తి అవగాహనను కలిగించారు. స్థానిక సీఐ జే.సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులు 10వ తరగతి విద్యార్ధులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్ శివ ప్రసాద్ విద్యార్ధులకు పరీక్షలను ఎదుర్కొనే మానసిక ధైర్యాన్ని కలిగించాడు. ఈ కార్యక్రమంలో కాజీపేట సర్కిల్ ఏసీపీ తిరుమల, డిసిపి బారి, ఎంఈఓ రామ్ కిషన్‌రాజ్, హసన్ పర్తి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## సర్వాయి పాపన్న జయంతి వర్ధంతి ఉత్సవాలను ఘనంగా ఏర్పాటు చేసుకోవాలి

**-గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలి**

**-గోడిశాల యాదగిరి గౌడ్**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో కల్లు గీత కార్మికుల నాయకులు మండల స్థాయి విస్తృత సమావేశంలో మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి గౌడ్, మండల అధ్యక్షులు జనగానీ లక్ష్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గంలోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి గౌడ కులస్తుల కోసం పాటుపడి ప్రతి గ్రామంలో కల్లు గీత కార్మికుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వర్ధంతి ఉత్సవాలను ప్రతి ఏడు ఆగస్టు 18న జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవాలని, అలాగే మండల కేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటుతో పాటు కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేసు కావాలని అన్నారు. దీని కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని అన్నారు. అలాగే ప్రభుత్వం అధికారికంగా సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి గౌడ కులస్తుల కోసం ప్రత్యేక హోదా కల్పించాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలను అనుసరిస్తూ ప్రతిగీత కార్మికుడు హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గీత కార్మికులు మొడెం సమ్మయ్య గౌడ్, మాచర్ల రమేష్, చింత వీరాస్వామి గౌడ్, బత్తిని రవీంరద్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, సుమన్ గౌడ్, శ్రీపతి సదానందం గౌడ్, సమ్మయ్య గౌడ్, దూలం ప్రభాకర్ గౌడ్, కుర్ర రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేథడ్రిల్ చర్చ్‌లో జరిగిన ఫాతిమా ఫీస్ట్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రభాతవార్త-సుబేదారి

కాజీపేట ఫాతిమా నగర్ కేథడ్రిల్ చర్చ్‌లో జరిగిన ఫాతిమా ఫీస్ట్ ఉత్సవాల్లో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చర్చ్ నిర్వాహకులు బిషప్ ఉడుముల బాలా కలిసి నాయిని రాజేందర్ రెడ్డిని సన్మానించారు. అనంతరం క్రైస్తవ సోదరసోదరి మనులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేవుడు అందరినీ చల్లగా చూడాలని, దేవుని కరుణ అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ ఉదుముల బాల, ఫాతిమా కేథడ్రిల్ చర్చ్ చైర్మన్ దయాసాగర్, గంగారపు అమృతరావు, కార్పొరేటర్ మానస రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సీతక్కను సన్మానించిన హనుమకొండ టీఎన్‌జీఓస్

ప్రభాతవారత్త-సుబేదారి:



హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతల రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖమత్యులు ధనాసరి అనసూయ సీతక్కను ములుగులో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు సీతక్క మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తారని ఉద్యోగులకు సంబంధించిన సమస్యలన్నీ ముఖ్యమంత్రి త్వరలోనే పరిష్కరిస్తారని పేర్కొంటూ తమ ప్రభుత్వం ఎంప్లాయ్ ఫ్రెండ్లీ అని రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా ఉద్యోగులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, రాష్ట్ర నేతలు కత్తి రమేష్, లక్ష్మిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన కేడల ప్రసాద్

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్ నూతనంగా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన నందినాయక్‌న్ ధర్మసామాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు డా. కేడల ప్రసాద్‌పటేల్ మర్యాదపూం్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసులకు ప్రజల సహాయ సహకారాలు అందిస్తేనే సమాజంలో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఉంటాయని అన్నారు. ఏసీపీని కలిసిన వారిలో పోలేపాక ఏలియా, కలకోట్ల సంజీవ, జవహార్‌లాల్‌నెహ్రూనాయక్, రౌతు శ్రీనివాస్ తదితరులు, దర్మసమాజ్, పార్టీ నాయకులు ఉన్నారు.

## సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌గా కేతిడి దీపక్‌కరెడ్డి

ప్రభాతవార్త-బాలసముద్రం:



హనుమకొండ జిల్లా సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌గా కేతిడి దీపక్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా డిపార్టుమెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్ పట్టెం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా డిపార్టుమెంట్ గతంలో నియమించిన జిల్లా కోఆర్డినేటర్స్, జిల్లా కోఆర్డినేటర్స్‌ను రద్దు చేసిన కొత్తగా జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్‌ని నియమించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేనటువంటి కోఆర్డినేటర్లను తొలగిస్తూ కొత్తగా 33 జిల్లాలకు సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కేతిడి దీపక్‌రెడ్డి మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించి, ఎల్లవేళలా అండగా ఉన్న వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్మీ పోలీస్ ఫోర్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపిడిఓ విజయ్‌కుమార్

**-కడారి బిక్షపతి**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడిఓ ఎన్.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆర్మీ పోలీస్ ఫోర్స్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్‌కుమార్‌తో పాటు ఎంపిఓ రవి, ఏఈ ప్రణయ్, సూపర్‌డెంట్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షులు సుకిని సంతాజి, బొల్లిపోగు రమేష్‌బాబు, శనిగరపు వెంకటేష్ పాల్గొన్నారు.

## బైబుల్ క్విజ్ పోటీలో చర్చి ఫాదర్ నవీన్‌కు ప్రథమ బహుమతి

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఉన్న విచారణ గురువు క్యాథలిక్ చర్చి ఫాదర్ మాచర్ల నవీన్ కుమార్‌కు జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించిన పోటీలో పాల్గొనగా ప్రథమ స్థానం షీల్డ్ లభించగా ఫాతిమా ఫెస్ట్‌లో ఇమేన్ న్సే కార్డినల్ పూల ఆంటోని చేతుల మీద బుధవారం అందుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ ఫాదర్ మాట్లాడుతూ.. ఫాతిమా ఫెస్టివల్ పండుగ రోజున అందుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు.

## ఆడపిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత

హసన్‌పర్తి, ప్రభాతవార్త:

ఆడపిల్లల సంరక్షణ సమాజంలో ప్రతి ఒక్కరు తీసుకోవాలని జిల్లా మహిళా సంక్షేమ అధికారిని మధురిమ అన్నారు. ఐసిడిఎస్ పందిని సెక్టర్ కక్కిరాల పల్లిలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బ్రూణ హత్యలను నివారించే ఆడపిల్ల సంరక్షణ చేపట్టాలని సూచించారు. సమాజంలో ఇప్పటికీ ఆడపిల్లల పట్ల వివక్ష చూపించే తల్లిదండ్రులు ఉండడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించే విధంగా ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ ప్రభుత్వం అనేక అవకాశాలను కల్పించడం సంతోషకరమని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సృజన, స్పెషలిస్ట్ స్వర్ణలత, ఎంపీటీసీ రమేష్, మాజీ సర్పంచ్ కే. రమేష్, మాజీ ఎంపీటీసీ కోల శ్రీనివాస్, సెక్రటరీ నిర్మల్ కుమార్, శ్రీలేఖ, హైమ, వక్కుల పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన ప్రపంచం కోసం పౌష్టికాహారం తప్పనిసరి

*వాజేడు, మార్చి 13, (ప్రభాతవార్త):*

పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనానికి పునాది అని శిశు సంక్షేమశాఖ జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత అన్నారు.

మండలంలోని జంగాలపల్లిలో బుధవారం నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి ఆమె హాజరైనారు. పోషణ పక్షంలో ప్రతి గామ పరిధిలో ఉన్న తల్లులు, పిల్లలు, కిషోరబాలికలు, మరియు మహిళలు సరైన పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవనానికి పునాది వేయాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను, ఉద్యోగులు ప్రజలను చైతన్యవంతంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపివో శిరీష, ఎంపిడివో విజయ, డిప్యూటి తహసీల్దార్ రాహుల్‌వర్మ, ఐసిడిఎస్



సూపర్‌వైజర్లు రమాదేవి, పుష్పవతి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు. పోషణ పక్షం సందర్భంగా ఆరోగ్యవంతమైన బిడ్డకు, ప్రీ స్కూల్‌కు రెగ్యులర్‌గా హాజరైన బిడ్డకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

# ములుగులో ఘనంగా మొల్ల జయంతి

**మొల్ల రామాయణం రాసిన గొప్ప కవయిత్రి**

**కవితలల్లిన తొలి తెలుగు విదుషీమణి మొల్ల**

**కుమ్మర్ల సంఘం గౌరవ అధ్యక్షులు ఆశాడపు దేవేందర్**

**కుమ్మర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చెల్పూరు రాజ్ కుమార్**

*ములుగు, మార్చి 13, (ప్రభాతవార్త :*

కుమ్మర్ల తొలి ఆడపడుచు శ్రీశ్రీశ్రీ అతుకూరి మొల్ల కుమ్మర్ల సంఘం ములుగు జిల్లా గౌరవ అధ్యక్షుడు, బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని ఎర్రిగట్టమ్మ సమీపంలోని సంఘం భవనంలో బుధవారం మొల్ల జయంతి వేడుకలను ములుగు జిల్లా కుమ్మర్ల సంఘం అధ్యక్షులు చెల్పూరు రాజ్ కుమార్ అధ్యతన జరిగింది. మొదట అతుకూరి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుమ్మర్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ రామాయణాన్ని అతుకూరి మొల్ల 16 వ శతాబ్దంలో తెలుగు కవయిత్రి అని తెలుగులో మొల్ల రామాయణాన్ని రాసిన



గొప్ప వ్యక్తి అని తెలిపారు. మొల్ల శ్రీ కృష్ణదేవరాయలు సమయంలోనిదని ప్రస్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైఎస్ఆర్ (కడప) జిల్లా కేంద్రానికి 56 కిలో మీటర్లు, బద్వేలుకు 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న గోపవరం మండల కేంద్రంలో జన్మించిందని పేర్కొన్నారు. కుమ్మర్ల సామాజికులు అందరూ మొల్లను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని ఆయన తెలిపారు. కుమ్మర్లు ఐక్యతతో ఉంటూ సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని దేవేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి కృష్ణ, జిల్లా వృత్తి సంఘం అధ్యక్షులు చెల్పూరి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# రోగులకు పండ్లు పంపిణీ సమాజ శ్రేయస్సే సర్వర్ ధ్యేయం

**సర్వర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు**

*ములుగు, మార్చి 13, (ప్రభాతవార్త :*



కామ్రేడ్ ఎండీ. సర్వర్ 74 వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో సర్వర్ చారిటబుల్ ట్రస్టు అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో అలుపెరుగని పోరాటం చేసిన సర్వర్ సమాజం కోసం తన ప్రాణాలర్పించావడని తెలిపారు. పేద ప్రజలకు సర్వర్ చారిటబుల్ ట్రస్టు అండ్ ఫౌండేషన్ అండగా ఉంటుందని, మును ముందు సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వర్ చారిటబుల్ ట్రస్టు అండ్ ఫౌండేషన్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# డీఏలు ప్రకటించక పోవడం విచారకరం

**పీఆర్టీయు తెలంగాణ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ సురేందర్**

*ములుగు, మార్చి 13, (ప్రభాతవార్త :*



క్యాబినెట్ మీటింగ్‌లో డీఏలు ప్రకటించక పోవడం విచారకరమని పీఆర్టీయు తెలంగాణ శాఖ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ సురేందర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే ఉద్యోగ, ఉపాధ్యాయులకు డీఏలు ప్రకటించాలని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నాలుగు పెండింగ్ బిల్లులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి చెల్లించలేదని, ఈ ప్రభుత్వమైనా డీఏలు చెల్లించి ఉద్యోగ, ఉపాధ్యాయులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

# ఘనంగా ద్వితీయ బొడ్రాయి ముత్యాలమ్మ వార్షికోత్సవం

*నూతనకల్,13మార్చి,(ప్రభాతవార్త):*

మండల పరిధిలోని మిరియాల గ్రామంలో బుధవారం ద్వితీయ బొడ్రాయి ముత్యాలమ్మ తల్లివార్షికోత్స వం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు జల బిందెలతో పాటు బోనాలను దేవతలకు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జక్కి పరమేష్,మాజీ సర్పంచ్ కనకటి సునీత వెంకన్న, మన్యం రమేష్,శ్రావణి, నరేష్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు



# పీఎం సూరజ్ జాతీయ పోర్టల్‌ను ప్రారంభించిన నరేంద్ర మోడీ

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*




పీఎం సూరజ్ జాతీయ పోర్టల్‌ను న్యూఢిల్లీ నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లాంఛనంగా బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాల్‌లో వీడియో కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, ఇతర అధికారులతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అందుకున్న లబ్ధిదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపన్యాసం వీక్షించారు.సఫాయి కర్మచారిలకు ఈ పథకం ద్వారా చేకూర్చే లబ్ధిని ప్రధాని వివరించారు.ఆయుష్మాన్ కార్డ్స్ అందజేయడం జరుగుతుందని అన్నారు.పీఎం సూరజ్ పోర్టల్ ప్రారంభోత్స వ కార్యక్రమాన్ని వీక్షించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో కెనరా బ్యాంక్ అధికారులు ఏర్పాట్లు చేశారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

*నూతనకల్,13మార్చి,(ప్రభాతవార్త):*

ఎవరైనా అక్రమంగా ఇ సుక తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ జూకూరి సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో పాల్గొనివరాత్రి సమ యాలలో అనుమతులు లే కుండా ఎవరైనా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని ట్రాక్టర్లను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటిరెడ్డి, మల్లయ్య, విజయ్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేటలో మృతురాలి కుటుంబానికి మంత్రి సీతక్క పరామర్శ

*వెంకటాపూర్, మార్చి 13, (ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన హోటల్ వనమ్మ ఇటీవల మృతి చెందగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) బుధవారం గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె వనమాల కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆమె వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నౌశ తండాలో మెడికల్ క్యాంపు

**రోగాలపట్ల అప్రమత్తంగా ఉండాలి**

**టిబి, ఎయిడ్స్ జిల్లా నియంత్రణ**

**అధికారి డా.పోరిక రవీందర్ నాయక్**

*ములుగు, మార్చి 13, (ప్రభాతవార్త :*

వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా టిబి, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా. పోరిక రవీందర్ నా యక్ అన్నారు. ములుగు మం దలంలోని శివతండగ్రామ పం చాయతీ పరిధిలోని నౌశ త ండలో బుధవారం మెడికల్ క్యా ంపు నిర్వహించారు.ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరికి వైరల్ ఫీవర్ ఉన్నట్లు గా గుర్తించి మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. నందకిశోర్, ఏఎన్ఎం నాగారాణి, ఆశా వర్కర్ శారద పాల్గొన్నారు.

# సిఎం రేవంత్, ఎమ్మెల్యే కోమటిరెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనతి కాలంలోనే ప్రజా ఆదరణ పొందడం సిఎం రేవంత్‌రెడ్డి పాలనకు నిదర్శనమని చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పద్మశాలీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక చేనేత సహకార సంఘం ముందు సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల చిత్ర పటాలకు 11వ వార్డు అధ్యక్షులు గోశిక వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే చేనేత రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. నాడు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేనేత రంగంపై ఉన్న ఆపార అధరణతో రూ.అధిక నిధులు కేటాయించి ఆదుకున్నాడని, నేడు సిఎం రేవంత్‌రెడ్డి సైతం అదే పట్టుదలతో బడుగు, బలహీన వర్గాలకు చెందిన చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికతో



ముందుకు సాగుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామచంద్ర స్వామి అలయ ఛైర్మన్ బొబ్బిళ్ల మురళి, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, సుర్వి నర్సింహా, గుర్రం పాండురంగం, బడుగు లక్ష్మయ్య, గోశిక రవి, గోశిక నర్సింహా, బడుగు నర్సింహా, దోర్నాల సత్తిబాబు, బత్తుల రాజు, నల్ల నర్సింహా, కర్నాటి శ్రీశైలం, బాల్యం చంద్రయ్య తదితరులున్నారు.

## పోషణ పక్షం వేడుకలు

బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో పోషణ పక్షం వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.లలిత ముఖ్య అతిథిగా హాజరై లెర్నింగ్ కార్నర్స్ గురించి వివరించారు. లెర్నింగ్ కార్నర్స్ వల్ల పిల్లలకు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు ఎ.శోభా రాణి, రహీమున్నిసా, ఆయా ఎ.పద్మ, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి మతం ప్రాతిపధికన ఎన్నికల్లో లబ్దిపొందుకే పౌరసత్వ సవరణ బిల్లు : సిపిఐ

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 13 ప్రభాతవార్త



దేశంలో మతం ప్రాతిపదికన విభజించి ఎన్నికల్లో లబ్దిపొందటానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టంను అమల్లోకి తీసుకు వచ్చిందని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి ఆరోపించారు. బుధవారం నారాయణపురంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మతం పేరుతో బిజెపి ప్రభుత్వం ప్రజలను విడదీసి పరిపాలన సాగిస్తుందన్నారు. అదే విధంగా ఏనాటి నుంచో అమలు చేస్తామని హామీలు ప్రకటిస్తున్నప్పటికీ ఎస్‌బిఐకి సుప్రీం కోసర్టు కఠిన ఆదేశాలు జారీ చేసినా రోజునే ఎందుకు సిఎఎ అమలు ప్రకటన చేశారని వెంకటరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశ రాజ్యాంగం ఏనాడు ప్రజలను మతం పేరుతోటి గుర్తించలేదని, మతం అనేది భారత పౌరసత్వం పొందటానికి ఎన్నటికీ ప్రాతిపధిక కాదన్నారు. పౌరసత్వ సాధనకు మతం ఎప్పుడు మన దేశంలో ఒక అర్హత కాబోదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, బచ్చనగోని గాలయ్య, కె.శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, యాదగిరిరావు, దేశిడి నరేందర్‌రెడ్డి, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, తోకల రాంరెడ్డి, బీమనపల్లి గాలయ్య, మన్నె బీమారెడ్డి, సింగపంగ రమేష్, రుద్ర రాములు, సత్యనారాయణ తదితరులున్నారు.

## రాఘవాపురంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు

బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త



కెతెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కోసం లక్ష్మీదేవిగూడెం, రాఘవాపురం గ్రామాల్లో బుధవారం రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఇనర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రామ కార్యదర్శి, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించగా ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్స్ వాలంటీర్స్ కలిసి గ్రామంలోని చెత్త, పనికిరాని మొక్కలు ఉన్న ప్రదేశాలు ఇతర పరిసరాలను శుభ్రం చేయించారు. గ్రామస్తుల నుంచి మంచి స్పందన వచ్చిందని, ఎన్ఎస్ఎస్ టీం సభ్యులు తెలిపారు. ఈ స్పందన తమకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఈ స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలను చేపడతామన్నారు. గ్రామస్తులు కూడా ఎన్ఎస్ఎస్ టీంతో కలిసి సహకరించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టినటువంటి కళాశాల ప్రిన్సిపల్ ఆర్.పాండురంగ శర్మ, ప్రోగ్రాం నిర్వాహకులు డా॥విజయలక్ష్మీ, స్రవంతి, ప్రతిభ, సంతోష్‌లతో పాటు వాలంటీర్స్‌ను అభినందించారు. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ మాట్లాడుతూ సామాజిక స్పృహ, సేవా భావాన్ని పెంపొందించడంలో బృందం ఎప్పుడు ముందుంటుందన్నారు.

## ఎయిమ్స్ హాస్పటల్‌ను సందర్శించిన సిపిఎం జిల్లా బృందం

బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త

భువనగిరి జిల్లా కేంద్రానికి అతి చేరువలో ఉన్న బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిని సిపిఎం జిల్లా ప్రతినిధుల బృందం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ ఎయిమ్స్ లో పూర్తి స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకువస్తే జిల్లా ప్రజలతో పాటు సమీప జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుంతుందన్నారు. రోజు రోజుకు రోగుల సంఖ్య పెరుగుతున్న ఎయిమ్స్‌లో ఓపి కౌంటర్లు మాత్రం నామమాత్రంగా ఉన్నాయన్నారు. రోజుకు 1500 మందికి పైగా రోగులు ఎయిమ్స్‌కు వస్తుంటారని, కేవలం 6 కౌంటర్లు మాత్రమే ఏర్పాటు చేయడం సరిపోవడం లేదన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మరిన్ని కౌంటర్లను ఏర్పాటు



చేయాలన్నారు. ఎయిమ్స్‌లో 41 డిపార్మెంట్‌లు ఉంటే కేవలం 30 మాత్రమే పని చేయడం ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించం లేదని అర్ధమౌతుందన్నారు. ప్రభుత్వం పేదల వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, బందారు శ్రీరాములు తదితరులున్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 13 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో తొలి తెలుగు మహిళా కవయిత్రి శ్రీశ్రీశ్రీ కుమ్మరి మొల్ల జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి పేద కుటుంబంలో జన్మించిన మహిళ చిన్న తనంలో కవిత్వం మీద ఆసక్తితో కవిత్వాన్ని నేర్చుకుని రామాయణాన్ని సంస్కృతం నుంచి తెలుగు బాషలోకి అనువాదించిన మొదటి మహిళా అని ఆమె కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బచ్చనగోని గాలయ్య, కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలువేరు నర్సింహా, హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, మందుగుల బాలక్రిష్ణ, కొన్‌రెడ్డి నర్సింహా, జక్కిడి చంద్రారెడ్డి, ముత్యాల నారాయణ, బొఉడ్డపల్లి యాదయ్య, చిలువేరు వెంకటేశం, సైదులు, శేఖర్, భిక్షమయ్య, శంకర్, కృష్ణ తదితరులున్నారు.

## నేలపట్ల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ సహకారంతో సమకూర్చిన పరీక్షా ప్యాడ్స్, పెన్నులు, వివేకానంత పుస్తకాలును సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ రానున్న వార్షిక పరీక్షల్లో మంచి ప్రతిభ కనపర్చి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీవాణి, ప్రధానోపాధ్యాయులు బి.గిరిధర్‌బాబు, ఉపాధ్యాయులు రవీంద్రచారి, గౌస్‌పాషా, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

: ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎస్.శోభారాణి

చౌటుప్పల్, మార్చి 13 ప్రభాతవార్త

వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎస్.శోభారాణి కోరారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో బుధవారం ఆమె ఆకస్మికంగా పర్యటనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన అంశాలపై సమీక్షించి పలు పనులను పర్యవేక్షించారు. అదే విధంగా జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ నర్సరీని సందర్శించి మొక్కల పెరుగుదలకు, సంరక్షణకు తగు జాగ్రత్తలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంపిడిఓ బి.సందీప్‌కుమార్, ఎంపిఓ కె.నర్సింహారావు, ఎపిఓ ఈశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శి పి.రమాదేవి, సిబ్బంది తదితరులున్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

హాలియా, ప్రభాతవార్త, మార్చి 13:



క్రిస్తుశేషులు జానపాటి సోమయ్య జ్ఞాపకార్థం కుమారుడు జానపాటి భాస్కర్, చేగొండి కృష్ణ, అధ్వర్యంలో అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని పరీక్షలు రాసి పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, అమృతయ్య, రామకృష్ణ, నిర్మల, సునీత, శ్యామల, గురజాల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**-పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి**

**-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతి**

*మహబూబాబాద్,మార్చి13,ప్రభాతవార్త*

ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఎన్.హెచ్.ఎం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుక్మొద్దిన్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం ఒ కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సంబందిత వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో ఎన్‌హెచ్‌ఎంలను రెగ్యులరైజ్‌చేసి కేంద్రం నుండి 60శాతం, రాష్ట్రం నుండి 40శాతం కేటాయించారని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆ విధానాన్ని అమలుపరుచాలని కోరారు.గత ప్రభుత్వం వేతనాలు చెల్లించకుండా మా జీవితాలతో చెలగాటం ఆడారన్నారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత 23సంవత్సరాలుగా పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి క్యాడర్ ఫిక్స్ చేయాలన్నారు. మేము కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విశిష్ట సేవలందించామని గత ప్రభుత్వం దానిని గుర్తించకుండా మాపై నిర్లక్ష్యంగా వ్యవహ రించారన్నారు. కనీస ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని అయినా ప్రజా శ్రేయస్సు కోసం ఉద్యోగ రిత్యా అనేక సేవా కార్య క్రమాలు చేశామని అన్నారు. ఎన్‌హెచ్ఎం స్టాఫ్ నర్సుల వేత నాలను రూ.44.600కు పెంచా లన్నారు. అర్బన్, ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పిహెచ్‌ఎం జీతం రూ.40వేలు చెల్లించాలన్నారు. ఎన్‌హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న అకౌంటెంట్, డిఈవోస్‌లను ఎల్.డి కంప్యూటర్‌గా క్యాడర్ ఫిక్స్ చేయాలన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నిషియన్లకు సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. ఆయుష్ డిపార్ట్ మెంట్‌లో పనిచేస్తున్న మెడికల్ ఆఫిసర్‌లకు కనీస బేసిక్



వేతనం ఇవ్వాలన్నారు. బ్లడ్‌బ్యాంకు అటెండర్, డ్రైవర్‌కు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పల్లె దవాఖాన మెడికల్ ఆఫిసర్స్‌కి 30శాతం పిఆర్‌సిని కలుపుతూ రూ.52వేల వేతనం అందించా లన్నారు. ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులకు వయ స్సుతో నిమిత్తం లేకుండా రెగ్యులర్ చేయాలని ఉద్యోగ నియా మకాలలో వయసు సడలింపు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎ ల్‌హెచ్‌పి జిల్లా అధ్యక్షుడు కిషోర్, ఎన్‌హెచ్‌ఎం జిల్లా నాయకులు రాజ్‌కుమార్, సతీస్, అన్వేష్, రచన, రమ్య, వర్షిక పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క చేతుల మీదుగా టీఎన్జీవోస్ యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి కల్పిస్తాం**

**ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తుంది**

**టీఎన్జీవోస్ భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తా**

**అంగన్‌వాడీల సమస్యలు, ఆశావర్కర్ల సమస్య తీరుస్తా**

**కార్యదర్శులకు సాధారణ సెలవుల వర్తించేలా చర్యలు**

**పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా.సీతక్క**

*ములుగు, మార్చి 13, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ డైరీ, క్యాలెండర్ 2024 జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రేస్ ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, పదోన్నతులు చేపట్టి వారికి న్యాయం చేస్తామని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో టీఎన్జీవోస్ భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని, పంచాయతీ



కార్యదర్శుల సాధారణ సెలవుల్లో డ్యూటీ లేకుండా చూస్తానని, సాధారణ సెలవులు వర్తించే చర్యలు తీసుకుంటానని ఆమె పేర్కొన్నారు. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు సమస్యలు పరష్కరిస్తానని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేషన్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, కోశాధికారి భూక్యా లాల్ నాయక్, రమాదేవి, కుమార స్వామి, శ్రీవాణి, మేఘన, టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులు, ఉమ్మడి వరంగల్ జిల్లా హన్మకొండ అధ్యక్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరి సోమన్న, జనగాం జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్, కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్, భూపాలపల్లి కార్యదర్శి దశరథం రామారావు, మహబూబాబాద్ అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, కార్యదర్శులు మరియు ములుగు జిల్లా నాలుగు యూనిట్ల సభ్యులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం : డిఎస్పి సురేష్

**అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే క్రిమినల్ కేసులు**

*నెల్లికుదురు,మార్చి 13, ప్రభాతవార్త*

ఏలాంటి ఇసుక రవాణా అనుమతులు లేకుండా అక్రమంగా ఆకేరువాగు పరివాహాక ప్రాంతాల నుండి ఇసుకను తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అక్రమ ఇసుక రవాణాదారులను తొర్రూరు డిఎస్పి సురేష్ హెచ్చరించారు.బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా స్థానిక పోలీసులు పట్టుకున్న 15ట్రాక్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా తొర్రూరు సిఐ సంజీవ,నెల్లికుదురు ఎస్సై క్రాంతి కుమార్‌తో కలిసి మాట్లాడుతూ.....మండలంలోని ఆకేరువాగు పరివాహాక ప్రాంతాలు మేచరాజుపెల్లి,ఎర్రబెల్లిబెల్లిగూడెం,బ్రాహ్మణకొత్తపల్లి,మదనతూర్తి,భగ్నా తండా,మునిగలవీడులలో పోలీస్ నిఘాను పెంచనున్నామన్నారు.అక్రమ ఇసుక రవాణాదారులు ఇప్పటికైన మానుకోవాలని హెచ్చరించారు. ఇప్పటి నుండి అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల తడఖా చూపిస్తా మన్నారు. ఆకేరువాగు పరిసర ప్రాంతాల్లో ఉదయం,రాత్రి ఎల్లవేళల పోలీసుల నిఘా ఉంటునే ఉందన్నారు.అక్రమ ఇసక రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు.వారం రోజుల్లో అక్రమ ఇసకరవాణా సంగతి ఏమిటో చూస్తామన్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీసులు పట్టుకున్న ట్రాక్టర్ల వివరాలను వెల్లడించారు..1) టిఎస్ 26టిఏ 1738 జెల్ల యాకయ్య బ్రాహ్మణకొత్తపల్లి 2)టిఎస్ 26టిఎస్ 4990 జెల్లక మహేష్ పార్వతమ్మగూడెం 3) టిఎస్ 26టిఏ 5914 జెల్లక యాకయ్య





కోమటిపల్లి 4) టిఎస్ 26బి7620 బట్ల యాకయ్య కోమటిపల్లి 5) టిఎస్ 03ఈడి 0043 మాదాసు రాజు నెల్లికుదురు 6) టిఎస్ 26టిఏ 4607 ఎచ్ అశ్విన్ నెల్లికుదురు 7) టిఎస్ 03జడ్‌టిఆర్ 1904 పెరుమాండ్ల ప్రదీప్ బ్రాహ్మణకొత్తపల్లి 8)టిఎస్ 26టి 2624 జాటోతు రవి దుబ్బతండ నర్సింహులపేట మండలం 9) స్వరాజ్ టిఆర్ పయ్యావుల ప్రవీణ్ పొలేపల్లి తొర్రూరు మండలం 10) స్వరాజ్ టిఆర్ రేఖ అశోక్ రావిరాల 11) టిఎస్26టిఏ 1784 నిదనపల్లి ప్రవీణ్ పార్వతమ్మగూడెం 12) టిఎస్ 24టిఆర్ 9676ఆరేయ్ తరుణ రావిరాల 13) టిఎస్ 26టి 0045 జెల్ల నరసయ్య బ్రాహ్మణకొత్తపల్లి 15) టిఎస్ 26టిఏ 6061 బాదావత్ బాస్కర్ గువ్వలగుట్ట తండ ఎర్రబెల్లిగూడెం వివరాలను వెల్లడించారు.

**పోలింగ్ కేంద్రాల పరిశీలన :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, ప్రభుత్వ కళాశాలల్లో రానున్న పార్లమెంట్‌ను ఎన్నికలను పురస్కరించుకుని ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను తొర్రూరు డిఎస్పి సురేష్ సిఐ సంజీవ,నెల్లికుదురు ఎస్సై క్రాంతి కిరణ్‌తో కలిసి పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్,మార్చి13,ప్రభాతవార్త*



కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాద్యమని మహబూబాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. బుధ వారం మున్సిపాలిటి పరిధి లోని 16వ వార్డు ఎల్‌బిజి నగర్‌లో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మో హన్‌రెడ్డితో కలసి రూ.10లక్షల వ్యయంతో సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామన్నారు. తన సొంత నిధులతో రోడ్డును రూ.5లక్షలతో చేపడుతామని హామి ఇచ్చారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోచేసిన అభివృద్ధి కనిపిస్తుందని బిఆర్ఎస్ హాయంలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామిల్లో ఇప్పటికే ఐదు గ్యారెంటిలను అమలు చేశామని మిగిలిన గ్యారెంటిని కూడా త్వరలో అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టే పథకాలు అర్హులందరికి అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# వేసవి నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*కురవి,మార్చి13,ప్రభాతవార్త*



వేసవి కాలం సమీపిస్తున్న వేళ మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ అధ్యక్షతన జరిగిన మండల సభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నీరు సరిపోయిన సమయంలో ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. బోరుబావులు, మంచినీటి బావులను గుర్తించి ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో వీరబాబు, తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రరావు, ఎర్ర నాగేశ్వర్‌రావు, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, నారాయణ రాజేంద్రకుమార్, చిన్నం గనేష్, పలువురు ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వీరభద్రస్వామి రథోత్సవం

*కురవి,మార్చి13,ప్రభాతవార్త*

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు ముందుగా రథపూజ, వాస్తు పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు అమ్మవారికి వీక్షించేందుకు రథంపై అమ్మవారిని గ్రామపంచాయతీ సెంటర్ వరకు తీసుకెళ్లారు. దీంతో గ్రామస్థులు, భక్తులు మంగళహారతులు అర్పించి స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. రథోత్సవంతో కురవి రహదారుల్లో సందడి వాతా వరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్య నారాయణ, చైర్మన్ రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేష్, సంజీవరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సక్రు, భక్ష, సోమ్లు, ఉప్పలయ్య, సత్య నారాయణ, పలువురు ధర్మకర్తలు, కాంగ్రెస్ నాయకులు అంబటి వీరభద్రంగౌడ్, ఎర్ర నాగేశ్వర్‌రావు, మోహన్‌రావు, ఆలయ వంశం పారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్‌శర్మ, రమేష్, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, అభిలాస్, విజయ్, శివుడు, భక్తులు పాల్గొన్నారు.



# లయన్స్‌క్లబ్ సేవలు మర్చిపోలేనివి

**- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

*పాలకుర్తి, మార్చి13 (ప్రభాతవార్త) :*

లయన్స్‌క్లబ్ సేవలు మర్చిపోలేనివని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో లయన్స్ ఇంటర్నేషనల్ రీజినల్ మీటింగ్‌రాపాక విజయ్ నీలిమ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అంటే సేవ అని, సామాజిక స్ఫూర్తితో క్లబ్ ద్వారా సేవలు అందించడం అభినందనీయం అన్నారు. సేవ ఎంత చేశాం అనేది ముఖ్యం కాదని, సేవ చేయాలనే ఆలోచన మనసులో రావడం.. గొప్ప మనసు ఉన్న వారికే మాత్రమే వస్తుందన్నారు. డబ్బు ఎంతో మంది వద్ద ఉన్నా కొంతమంది వారు సంపాదించిన దాంట్లో ఇతరులకు సహాయం చేస్తారని తెలిపారు. లయన్స్ క్లబ్‌సేవలను ఆదర్శంగా తీసుకుని రాబోయే యువ తరం లయన్స్‌క్లబ్ లో చేరి మరిన్ని సేవలు అందించా లని కోరారు. లయన్స్‌క్లబ్ పాలకుర్తి భవనం నిర్మాణానికి తన వంతుగా సహకారం అందిస్తానని తెలిపారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తన కోడలు ఎమ్మెల్యేగా గెలువడంతో తాను ఇక్కడే ఉంటూ మరిన్ని సామాజిక సేవలు తమ ట్రస్టు ద్వారా నిరుపేదలకు అందించాలనే సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. లయన్స్‌క్లబ్ పాలకుర్తికి తమవంతు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ మానవతా దృక్పథంతో తమకు తోచిన విధంగా సామా జిక సేవ చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీ రాజేం దర్‌రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలపార్టీ అధ్యక్షులు గిరగానికుమారస్వామి, లయన్ జగన్మోహన్‌రెడ్డి, లయన్ ఉప్పల శ్రీనివాస్, ఐపీడీజీ జాయింట్ సెక్రటరీ కన్నాపరుశరాములు, జిల్లా గవర్నర్ కె.వెంకటరెడ్డి, అదనపు గవర్నర్, కె.చంద్రశేఖర్ ఆర్య, జిల్లా మాజీ గవర్నర్ జాన్‌బన్నీ, ప్రోగ్రాం చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కోచైర్మన్ మందా బుచ్చిరెడ్డి, బజ్జూరి వేణుగోపాల్, పాలకుర్తి క్లబ్ అధ్యక్షులు వీరమనేని సోమేశ్వరరావు, సెక్రటరీ యాకన్న, కోశాధికారి గజ్జి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



# కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

*జనగామ టౌన్, మార్చి13 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, బుధవారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 4137మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, బుధవారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 4137 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యార్థుల సంఖ్య 3593 ఉండగా 3506మంది విద్యార్థులు మాత్రం హాజర య్యరని, 87మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 681 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 631 మంది విద్యార్థులు హాజరు కాగా, 50మంది విద్యా ర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 4274మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4137మంది విద్యార్థులు హాజరు కాగా, 137మంది విద్యార్థులు గైర్హాజరు 96.79శాతం మంది హాజరైనట్లు తెలిపారు. బుధవారం పరీక్షలకు డీఐఈవో బైరి శ్రీనివాస్ నర్మెటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించగా, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయ రాజు దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కొడకండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు స్టేషన్ ఘన్‌పూర్‌లోని టీఎస్‌డబ్ల్యూ ఆర్‌జేసీ, మోడల్ జూనియర్ కళాశాలలను సందర్శించారు.

## ల్యాండ్ అక్విజేషన్‌పై ఢిల్లీ క్యాబినెట్ సెక్రటరీ వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 13 (ప్రభాతవార్త) :*



ల్యాండ్ అక్విజేషన్‌పై ఢిల్లీ క్యాబినెట్ సెక్రటరీ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించగా బుధవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌నుంచి జిల్లా కలెక్టరన పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొని భూసేకరణ పై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే అభివృద్ధి పనులు ఎన్‌హెచ్ 163 వరంగల్ నుంచి ఖమ్మం, అలాగే కాజీపేట నుంచి విజయవాడ మధ్య థర్డ్‌లైన్ నిర్మాణానికి భూసేకరణ పనులు ఈనెల 31లోపు పూర్తి చేస్తామన్నారు. అలాగే నేషనల్ హైవే, రైల్వేకి సంబంధించి భూ సేకరణలో అవార్డ్‌పాస్ అయిన దాదాపు 30మంది లబ్ధిదారులకు సంబంధించిన 3కోట్ల రూపాయలను వారి బ్యాంక్ ఖాతా ద్వారా సంబంధిత లబ్ధిదారుల ఖాతా ద్వారా జమచేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌రెవెన్యూ సంధ్యారాణి, ఆర్డీవో నర్సంపేట కృష్ణవేణి, ల్యాండ్ అక్విజేషన్ తహసీల్దార్ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ జరిగేలా చర్యలు తీసుకోవాలి

**-అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 13 (ప్రభాతవార్త) :*



జిల్లాలోని ముస్లిం సోదరుల రంజాన్‌ను ప్రశాంతవాతావరణంలో జరిగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు జిల్లా కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌తో కలిసి రంజాన్ పర్వదినం నేపథ్యంలో ఇన్‌చార్జి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య అధ్యక్షతన జరిగిన సంబంధింత ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, ముస్లిం మతపెద్దలతో పండుగ నిర్వహణ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినం పురస్కరించుకుని మసీదులు, ఈద్గాలలో మౌలిక వసతుల కల్పనతోపాటు తగినంత లైటింగ్, పటిష్ట పారిశుద్యం చేయా లని, పోలీసు, జీడబ్ల్యుఎంసీ, ఇతర శాఖల సమన్వయంతో పండుగ నిర్వహణ ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ అడిషనల్ కమిషనర్ అనీస్ ఉర్ రశీద్, ఎసీపీ డీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, ఏసీపీలు నందీరామ్ నాయక్, సీఎంహెచ్‌ఓ రాజేష్, ఇంజనీరింగ్ అధికారులు, ముస్లిం మతపెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్న డాక్టర్ అహ్మద్

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 13 (ప్రభాతవార్త) :*

హన్మకొండ డీఎం అండ్ హెచ్ఓ ఆఫీస్‌లో బుధవారం కొత్తగా ఇన్‌చార్జి తీసుకున్న డిస్ట్రిక్ట్ ఎమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్‌ను ఆర్‌ఈఎస్‌కె హన్మకొండ వైద్యాధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రశాంత్, డాక్టరన బి.దుర్గాప్రసాద్, డాక్టర్ మనోహరన, డా.రవీందర్, డా.కుమారస్వామి, డా.టి.కవిత, అనిశెట్టి రమేష్, జ్యోతి, కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## కుమారన్న మరణం తీరని లోటు

**మంత్రి డా. సీతక్క**

*ములుగు, మార్చి 13, (ప్రభాతవార్త) :*



నల్లెల కుమారస్వామి మరణం నాతో పాటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో నల్లెల కుమారస్వామి ప్రథమ వర్ధంతి బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీతక్క హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుమారన్న మృతితో ములుగు ప్రజలకు ఎంతో నష్టం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతా..

**ఎమ్మెల్యే మాధవరెడ్డి**

*నర్సంపేట, మార్చి 13, (ప్రభాతవార్త*



పట్టణాభివృద్ధికి అన్ని రకాల తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ సిబ్బందికి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. పాలకవర్గ సభ్యులతో పాటు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి పట్టణంలో సమస్యలు లేకుండా చూడాలన్నారు. అన్ని వార్డులలో పారిశుద్య నిర్మూళన, విద్యుద్దీకరణ, నీటిసరఫరాతో పాటు మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో నర్సంపేట మున్సిపాలిటిని ఆదర్శంగా నిలిపేందుకు అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, కమీషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, వేముల సాంబయ్యగౌడ్, రాయిడి కీర్తి, ఓర్సు అంజలి, శ్రీదేవి, విజయ్, ఎలకంటి విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

## బల్దియాలో రెవెన్యూ సమస్యల పరిష్కార మేళా..

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 13 (ప్రభాతవార్త) :*

బల్దియాలో నిర్వహించిన రెవెన్యూ సమస్యల పరిష్కార మేళాలో బుధవారం కాశీబుగ్గ సర్కిల్ పరిధికి సంబంధించిన 5, కాజీపేట సర్కిల్ పరిధికి సంబంధించి 6 దరఖాస్తులు మొత్తం 11 దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. ప్రతీ బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్నుల మేళా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో నూతన ఇంటినిర్మాణం, ఇంటిపన్ను, సవరణ, యజమాని పేరు, సవరణ, ఇంటినంబర్‌సవరణ, ఖాళీ స్థలానికి పన్నువిధింపు, ఇంటిపన్ను మార్పు తదితర సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అనిల్, హబీబొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీ

**రఘునాథపల్లి, మార్చి13 ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలతో వాహనాలు తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ రాజు మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపే వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండాలని, బుధవారం మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద సాయంత్రం వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడవరాదని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.



తల్లిదండ్రులు చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లోని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎండాకాలం దొంగలపట్ల అపరిచిత వ్యక్తులపట్ల అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని, వెంటనే 100కు డయల్‌చేసి సమాచారం అందించాలన్నారు. గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నిర్మూలించాలని ఆయన తెలిపారు. ఎవరైనా సైబర్‌నేరాలకు గురైతే 1930నంబర్‌కు సమాచారం అందించా లన్నారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్‌ఐ నాగరాజు, సీఆర్‌పీ బలగాలు పోలీస్‌సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ముందే మురికి కాలువ..! పట్టించుకోని అధికారులు..!!

**రఘునాథపల్లి, మార్చి13 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామంలో మురికి కాలువలు కంపుకొడుతున్నాయి. గ్రామం నుంచి వచ్చే మురికి నీళ్లు నెలల తరబడి నుంచి కల్వర్టు చెత్తా చెదారంతో నిండినా అధికారులు పట్టించుకోకపోవడంతో బయటకు వెళ్లాల్సిన మురుగునీరు వెళ్లకుండా తమ ఇండ్లలోకి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో తాము రోగాల బారినపడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, దుర్గంధం వెదజల్లే ఈ కల్వర్టు గ్రామపంచాయతీకి వెళ్లే దారిలోనే ఉంది. ఈ దారివెంట అధికారులు వస్తూ పోతూ ఉంటారు కానీ ఇంతవరకు దీనిని పట్టించుకునే నాథుడే లేడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని చెత్తాచెదారంతో నిండిన కల్వర్టును శుభ్రం చేయించి మురుగునీరు నిల్వకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## హైమాక్స్ లైట్లు ప్రారంభించిన జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి

**లింగాలఘణపురం, మార్చి13 ప్రభాతవార్త :**



లింగాలఘణపురం మండలంలోని చీటూరు, సిరిపురం గ్రామాలలో జడ్పీటీసీ నిధులతో మంథోనిగూడెం, జీడికల్ గ్రామంలో ఎంపీ నిధులతో హైమాక్స్ సెంట్రల్ లైట్లను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో స్థానిక జడ్పీటీసీ, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు గుడి వంశీధర్‌రెడ్డి బుధవారం హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, మండలపార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, వేముల కృష్ణారెడ్డి, బోయిని రాజు, మాజీసర్పంచ్ దూసరి గణపతి, సత్యనారాయణ, మర్రి లక్ష్మీభాస్కర్, కాటం కుమారస్వామి, ఎంపీటీసీ బర్ల మాధవికుమార్, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, అంతగల్ల రామచందర్, గ్రామశాఖ అధ్యక్షులు అయల రమేష్,బీరం లక్ష్మారెడ్డి, బాలమల్లేశ్, మల్లేశ్, ఋషిగంపల ఆంజనేయులు, గోపాలదాసు ఉపేందర్, ఒరుగంటి రాజు, సోమయ్య, శనిగరం నరేష్ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన పల్లా సుందర్‌రాంరెడ్డి

**దేవరుప్పుల, మార్చి13 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలం నిర్మాల గ్రామానికిచెందిన జిల్లా నాయకులు పల్లా సుందరామిరెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు కలిసారు.

## సైడ్‌కాలువ పనులు ప్రారంభించిన ఎంపీపీ, జడ్పీటీసీ

**పాలకుర్తి, మార్చి13 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలకేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డ్రైనేజీ పనుల నిర్మాణం పనులు ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్ ప్రారంభించారు. జడ్పీ నిధులనుంచి కేటాయించిన వ్యయంతో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మధార్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డ్రైనేజీ కోసం 3లక్షల వ్యయంతో నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు కమ్మగాని పుష్పలత, నాగన్న, మండల కోఆప్షన్ సర్వర్‌ఖాన్, పెనుగొండ రమేష్ పాల్గొన్నారు.

## బాధిత స్నేహితురాలికి చేయూత

**తరిగొప్పుల, మార్చి13 ప్రభాతవార్త :**



అనారోగ్యంతో ఇటీవల భర్త మరణించిన తమ చిన్ననాటి స్నేహితురాలికి పాఠశాల పూర్వ స్నేహితులు బుధవారం ఆర్థికసాయం అందచేశారు. మండలకేంద్రానికి చెందిన కొండ వెంకట నర్సవ్వ భర్త ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు బాధితురాలును పరామర్శించి రూ.25వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్నేహితురాలు భర్తను కోల్పోవడం చాలా బాధాకరంఅని, తన కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కొయ్యడ శ్రీరాములు, నాగబండి శివశంకర్, ఏదునూరి నరసింహులు, బెజుగం రాజు, దానియేలు, స్వరూప పాల్గొన్నారు.

## ఎస్‌ఐని కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

**చిల్పూర్, మార్చి13 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలం పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ ముత్యం రాజేందర్‌ను మండల బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో చిల్పూర్ మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్‌నాయక్, వంగలపల్లి ఉపసర్పంచ్ ఆమంచ రవి, సీనియర్‌నాయకులు ఆరూరి దాసు, చిట్యాల దావీద్, చిల్పూర్ మండల యూత్ ఉపాధ్యక్షులు ఆరూరి రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు బీఆర్‌ఎస్‌కు లేదు

**బచ్చన్నపేట, మార్చి13 ప్రభాతవార్త :**



కాంగ్రెస్‌పార్టీని విమర్శించే నైతికహక్కు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులకు లేదని ఎమ్మెల్యే పల్లా అసమర్థతతోనే ఈ ప్రాంతం నీళ్లు సిద్దిపేటకు తరలివెళ్లుతున్నాయని పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ ఎద్దేవా చేశారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బచ్చన్నపేట, చేర్యాల మండల ప్రాంత రైతులు సాగునీరు లేక పంటలు ఎండిపోతుంటే ఇక్కడి నీళ్లు అన్ని హరీష్‌రావు సిద్దిపేటకు తీసుకెళ్లుతుంటే నడీసప్పుడు లేకుండా మొద్దునిద్ర పోతున్నారని, ఇప్పటికైనా కళ్లుతెరిచి చూడాలని రైతుల బాధలు మీకు తెలియదన్నారు. జనగామ ప్రాంత రైతుల మీద ప్రేమ ఉంటే తపాస్‌పల్లి రిజర్వాయర్ నీళ్లు మన మండలాలకు మళ్లించి రైతుల పొలాలను సస్యశ్యామలం చేయాలని కోరారు. మీరు ఇక్కడ స్థానికేతరులు కాబట్టి ఇక్కడి రైతుల కష్టాలు మీకు అర్థం కావడంలేదన్నారు. మీకు ఓటువేసినందుకు రైతులు ఉరివేసుకునే పరిస్థితిని తీసుకవచ్చారని, ఇప్పటికైనా కళ్లు తెరిచి చూడాలని లేకపోతే నియోజకవర్గ రైతులకు క్షమాపణ చెప్పి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిన్నింటి నారాయణరెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, చెరుకూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్‌వద్ద బస్సుషెల్టర్ ఏర్పాటు

**రఘునాథపల్లి, మార్చి13 ప్రభాతవార్త :** మండలంలోని వెల్ది మోడల్‌స్కూల్ విద్యార్థులకు బస్‌షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారిని చూసి బస్‌షెల్టర్ ఏర్పాటుకు వెల్ది గ్రామానికి చెందిన సమాజ సేవకులు గుర్రాల లక్ష్మణ్ ముందుకు వచ్చాడు. బుధవారం వెల్ది గ్రామస్తులతో కలిసి బస్‌షెల్టర్ కొరకు శంకుస్థాపన చేశారు. గతంలో గ్రామంలో గుర్రాల లక్ష్మణ్ ఎస్సీ శ్మశాన వాటిక వద్ద వాటర్‌ట్యాంక్, గ్రామ అభివృద్ధికి రూ.10వేల విరాళం, నేడు మోడల్‌స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్, పెదగోని ఉప్పలయ్యగౌడ్, పెద్దగోని యాదగిరి,రాసమల్ల కొమురయ్య, సింగపురం రవి, జీడికంటి రాములు, నూనెముంతల యాకస్వామి, గోనె సుధాకర్, మరికుక్కల రాజు, చెంచు మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, గాదెపాక యాదగిరి, కొయ్యడస్వామి, పెండ్లి భాస్కర్‌రెడ్డి, బత్తిని మల్లేశ్, యాదిరెడ్డి, జీడికంటి నాగరాజు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఆర్థిక సహాయ చెక్కులను అందించిన ఎమ్మెల్యే

నర్సంపేట, మార్చి 13,ప్రభాతవార్త

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మహిళా,శిశు,వికలాంగుల,వయోవృద్ధుల శాఖకి సంబంధించి దివ్యంగులకు ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీం కింద ఆర్థిక సహాయం అందిస్తూ బుధవారం చెక్కులు(8), 4జీ సార్ట్ ఫోన్స్(2), పంపిణీ చేయడం జరిగింది. సీడీపీఓ ఎ.రాధిక, ఏసీడీపీఓ శ్రీదేవి, యుడీసీ అలీ, ఎల్‌డిసి రమ, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్ హాజరు అయ్యారు.





## నర్సంపేట వార్త

నర్సంపేట,చెన్నారావుపేట,దుగ్గొండి,
నెక్కొండ, నల్లబెల్లి, ఖానాపురం

## ఆలయ నిర్మాణానికి దాతలు చేయూత

చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త



శ్రీ కంట మహేశ్వర స్వామి మరియు సురమాంబ దేవి ఆలయ నిర్మాణానికి దాతలు చేయుత అందించారు. చెన్నారావుపేట మండలం పాపక్కపేట గ్రామంలో శ్రీ కంఠ మహేశ్వరస్వామి మరియు సురమంబ దేవి(కాటమయ్య) ఉత్సవాలు నిర్వహణలో భాగంగా శ్రీ కంఠ మహేశ్వర స్వామి మరియు సూరమంబ దేవి ఆలయ నిర్మాణానికి ఒక్క లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన మేడి రమాదేవి-దేవేందర్ గౌడ్ కుమారులు మేడి శ్రావణ్ కుమార్ గౌడ్, అనిల్ గౌడ్‌లు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుల పెద్ద మనిషి మేడి ప్రభాకర్ గౌడ్, గౌడ్ సంఘం అధ్యక్షులు కత్తి స్వామి గౌడ్, మాజీ అధ్యక్షులు బండి రమేష్ గౌడ్, తాల్ల సమ్మయ్య గౌడ్, మేడి సుధాకర్ గౌడ్, బుర్ర సుదర్శన్ గౌడ్, మదూరి బుచ్చి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజిక తనిఖీ పరాదర్శకంగా చేయాలి

దుగ్గొండి,మార్చి 13, ప్రభాతవార్త

సమాజిక తనిఖీ పరాదర్శకంగా చేయాలని ఎంపిడిఓ డాక్టర్ అరుంధతి అన్నారు. మండలంలోని వెంకటాపురం శివాజీనగర్ గ్రామంలో బుధవారం సామాజిక తనిఖీ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆమో మాట్లాడుతూ సమాజిక బృందం ఉపాధి హామీ పథకం పనులు చేసిన కూలీల వద్దకు వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. తనిఖీ బృందం జాబ్ కార్డులు ప్లేషిప్‌లు,రికార్డులను పరిశీలించారు. ఏపిఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వినోద్ కుమార్, బిఆర్‌పిలు నరేష్, టిఏ కట్టయ్య, ఏసీఓ రాజు, టిఏ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, మార్చి 13, ప్రభాతవార్త



మండలంలోని గుండ్లపల్లి పెద్ద కోర్పోలు గ్రామాలలో నూతన వదూరులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వదూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెష్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

నెక్కొండ, మార్చి 13, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్యులు చిరకాల వాంఛ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినేట్లో పచ్చ జెండా ఊపడంతో వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ఆర్యవైశ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియక్ ఆర్యవైశ్యలు తాళ్లూరి లక్ష్మయ్య, నంగునూరు శివయ్య, నంగునూరు భాస్కరరావు, గందె దామెదర్, గోరంట్ల వెంకటనారాయణలతో పాటు కొనిజెటి నారాయణ మూర్తి, కృష్ణ మూర్తి, వెంకటేశ్వర్లు, రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా హెల్త్ క్యాంపు

నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో జాతీయ సేవ పథకం మరియు మహిళా సాధికారత సెల్ వారి పంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ డయాగ్నోస్టిక్స్ హబ్ వారి సౌజన్యంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బానోజీపేట వారి పర్యవేక్షణలో మెగా హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రోగ్రామ్‌లో భాగంగా నర్సంపేట వాసులందరికి కోసం మరియు కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది కోసం ఈ క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఈ క్యాంపులో రక్తం నమూనా సేకరించి 14 టెస్టులు చేసి 25కు పైగా రిపోర్టులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్యాంపులో 100కు పైగా నగరవాసులు,విద్యార్థిని విద్యార్థులు మరియు సిబ్బంది రక్త పరీక్ష చేయించుకున్నారు. ఈ క్యాంపు గురవారం కూడా కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాల్సిందిగా కోరారు. డిస్ట్రిక్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఐ.శివనాగశ్రీను, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.రమేష్, మహిళా సాధికారత సెల్ కన్వీనర్ డాక్టర్ టి.సుమతి, సభ్యులు డాక్టర్ జిప్రసూన, యం శైలజతో పాటు ఏ.పావని, తోట రమేష్, యల్.సత్యనారాయణ. డాక్టర్ బి.విష్ణు కుమార్, డాక్టర్ లకన్ సింగ్, యం.నరేందర్, డాక్టర్ వి.పూర్ణ చందర్, యం.సమ్మయ్య, డాక్టర్ ఆర్.కుమారస్వామి మరియు నాన్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం

### ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని మర్రినర్స య్యాపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ పేరుతో ఇల్లు నిర్మించి వారి కళలను సాకారం చేస్తామన్నారు. అనంతరం పట్టణంలోని 23వ వార్డు రాజీవ్‌నగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మండల పరిషత్ మాజీ చైర్మన్ చింతల సాంబరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్లు ఓర్సు అంజలి, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, 23వ వార్డు ఇంచార్జి మాదాసి రవి, పట్టణ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, బానాల శ్రీనివాస్, 23వ వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, గద్ద సంజీవజ్యోతి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రమ, పద్మాబాయి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



**నెక్కొండలో....**

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన దంతాల శ్యామ్‌భాగ్య దంపతుల సొంతింటి కలను నెరవేర్చుటకు అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్మతమ్మ, నెక్కొండ రామాలయ కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకటసుబ్బారెడ్డి, చల్ల పాపిరెడ్డి మేరుగు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటివని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంను బుదవారం ప్రారంభిం చారు. ముందుగా ఒలిగె స్రవంతి రాజు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిల పాలన పోయి ప్రజాపాలన వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమన్నారు. గత పాలకులు పది సంవత్సరాల కాలంలో ఎన్నో మాయమాటలు చెప్పి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని ఓట్లు దండుకున్నారన్నారు. ఏ ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తామన్నారు. మహిళా సంఘాలు వడ్డీ లేని రుణాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. ఇల్లులేని నిరుపేదలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామ గ్రామాన ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి ఇంటికి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. ఇందిరమ్మ పాలనలో పక్షపాతం లేకుండా ప్రతి నిరుపేదకు ఫలాలు అందేవిధంగా చేస్తామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త శ్రామికుడిలా నిరంతరం శ్రమించాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, చుక్క రమేష్, హింగోలి రాజేశ్వర్‌రావు, నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, కొమ్మ లక్ష్మయ్య, పెండెం రామానంద్, నర్సింగరావు, మాదాసి సాంబయ్య, దంజ్యానాయక్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...** బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో పేదింటి మహిళ టేకుల కవిత అనే పేద మహిళకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సిద్దేన రమేష్, తప్పేట రమేష్, మాజీ సర్పంచులు తూటి పావని రమేష్, భద్రు నాయక్, ఎంపిటిసి రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్, మాజీ ఎంపిటిసిలు ఆవుల రాములు, ఇంద్రసేన రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరిష్, రూపిక శ్రావణ్ నాయకులు నారాయణ రెడ్డి మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా ఉద్యోగులకు త్వరలో టైం స్కేల్

**-పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి**




*నల్లబెల్లి, మార్చి 13,ప్రభాతవార్త*

కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రానున్న ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో మినిమం టైం స్కేల్ వర్తింప చేయుటకు పిఆర్టియు కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ప్రత్యేక అధికారి సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ ఉపాధ్యాయులకు ప్రసతి సెలవులు 30శాతం పిఆర్‌సి ఆన్లైన్‌లో బదిలీ కౌన్సిలింగ్ ఇప్పించిన ఘనత పిఆర్టియు శాఖకి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఎస్ఎస్సి ఉద్యోగుల కస్తూరిబా గాంధీ ఏహెచ్ఎస్ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ తీసుకువచ్చే బాధ్యత పిఆర్టియు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. కేర్ టేకర్ నియమించుటకు ప్రత్యేక ఐదు రోజుల సెలవులు ఇప్పించుటకు ప్రయత్నిస్తుంది అన్నారు. ఉపాధ్యాయుల పిఆర్‌టియు శాఖ మీద నమ్మకంతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మండల తిరుపతి రెడ్డి, కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జాలి రాఘవరెడ్డి, నల్లబెల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నకిరెడ్డి మహేందర్ , ఉడత రాజేందర్, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు పోలోజు భిక్షపతి, శ్రీధర్ బాబు, ఉపాధ్యక్షులు జక్కుల సుభాష్, జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కార్యదర్శి కృష్ణ, మండల మహిళా కార్యదర్శి శ్రీమాతా, మాజీ మండల అసోసియేటెడ్ అధ్యక్షుడు పురం బద్రీనాథ్, ఉపాధ్యాయులు శృతి, జ్యోతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**-రగ్బీ జిల్లా అధ్యక్షులు బానోతు సారంగపాణి**

*నల్లబెల్లి, మార్చి 13, ప్రభాతవార్త*



విద్యార్థులు చదువుతో పాటు అన్ని క్రీడల్లో రాణించి సమాజంలో ఉన్నత స్థాయిగా ఎదగాలని రగ్బీ క్రీడా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి పిలుపునిచ్చారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో బుధవారం ఇటీవల రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలలో రగ్బీ క్రీడల్లో రాణించిన 68 మంది బాల బాలికలకు ప్రశంస పత్రాలను అందించే కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు జవహర్లాల్ నెహ్రూ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బానోతు సారంగపాణి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రస్థాయి పోటీలు భువనగిరి జిల్లా ఆలేరు మండలం కాచారం గ్రామంలో జరగగా అక్కడ రాణించిన విద్యార్థులను జాతీయ స్థాయి క్రీడల్లో పోటీలు గుజరాత్ రాష్ట్రంలోని ఐటిఐ గాంధీ నగర్‌లోపాల్గొన్నారు. అక్కడ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రతి విద్యార్థి చదువులో రాణించడంతో పాటు అన్ని రకాల క్రీడాల్లో రాణించడం వల్ల స్నేహ సంబంధాలు మెరుగుపడి శరీర దారుఢ్యం పెరిగి, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని ఆయన విద్యార్థులకు సూచించారు. ఇలా విద్యతో పాటు క్రీడల్లో రాణించిన ప్రతి బాల బాలికలకు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన గుర్తు చేశారు. అనంతరం తన సొంత ఖర్చులతో క్రీడా దుస్తులను అందజేశారు. ఈ నేపథ్యంలో బాల బాలికలు జాతీయస్థాయిలో రాణించడానికి కృషి చేసిన క్రీడా ఉపాధ్యాయులు రవితో పాటు ఐదుగురు క్రీడా ఉపాధ్యాయులకు ట్రాక్ సూట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల బాలబాలికలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం నియమావళి మీడియా పాటించాలి

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పీ.ప్రావీణ్య ఆదేశాల మేరకు బుధవారం వరంగల్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) హాల్‌లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎన్నికల సంఘం నియమావళికి లోబడి ఎంసిసి, ఎంసిఎంసి (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ) సోషల్ మీడియా తదితర అంశాలపై అవగాహన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తర్వలో జరిగే లోక్‌సభ ఎన్నికలలో ఎంసిసీ, ఎంసిఎంసీ, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా అంశాలపై మాస్టర్ ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్‌పర్సన్‌గా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటణలకు ప్రి సర్టిఫికేషన్ అయిన తదుపరి మాత్రమే ప్రచురణ పోస్ట్ ప్రచారం చేయాలని, కేబుల్ చాన్నెళ్లలో, సోషల్ మీడియాలో ప్రాసరమయ్యే, పోస్టు చేయడం అన్ని వార్తలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో 24, 7 ఎంసిఎంసీ పర్యవేక్షిస్తుందన్నారు. అనంతరం ఎంసీఎంసీ సోషల్ మీడియాపై మీడియా ప్రతినిధుల సందేహాలను ఎంసీఎంసీ సోషల్ మీడియా బాధ్యులు, మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా మీడియా నోడల్ అధికారి ఆయూబ్‌అలీ, జిల్లా యంసిసి నోడల్ అధికారి బాలకృష్ణ, ఎంసిఎంసి సభ్యులు ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, మెండు రవీందర్, సోషల్ మీడియా సభ్యులు విష్ణువర్ధన్, మాస్టర్ ట్రైనర్ కృష్ణారెడ్డి శ్రీనివాస్, ప్రింట్ ఎలక్ట్రానిక్ సోస్‌మీడియా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

**-కలెక్టర్ సిక్తా పట్నాయక్**

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*



మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పోలీస్, ఎక్సైజ్, టీఎస్ న్యాబ్, జిఆర్పి, విద్యాశాఖ, ఇతర శాఖల అధికారులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరేన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖాల అధికారులతో నెలవారి సమీక్షా సమావేశాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహణతో సమాజంలో మార్పును తీసుకురావచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి మహమ్మద్ అబ్దుల్, డిఈవో డాక్టర్ అబ్దుల్ హై, డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అగ్రికల్చర్ జెడి రవీందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## పదవ తరగతి విద్యార్థుల జీవితానికి కీలకం

*చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త*



మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు 31మంది పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెప్పారు. పదవతరగతి విద్యార్తుల ఆత్మీయ వీడ్కోలు సభ పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చుపరులను అలరించాయి. ఈ సందర్భంగా ఉప్పరపల్లి జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలన్నారు. 10/10 జీపీఏ సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థి జీవితంలో పదో తరగతి మొదటి మెట్టని, విద్యార్థులు ఈ దశలోనే లక్ష్యాలను ఏర్పరుచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు సూచించారు. అనంతరం విద్యార్థులకు భోజన వసతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, ఉదయ్‌కుమార్, సిహెచ్ మాధవి, వేముల మమత, కే.మాధవి, జి.సుందర్, టి.మురళి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల్లో స్వయంపరిపాలన దినోత్సవం

*దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త*



మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల్లో బుధవారం స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విదార్థులకు తరగతి గతిలోకి వెళ్లి పాఠాలు బోధించారు. పలువురుని ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా బొమ్మగాని శ్రీమన్నారణ, ఉపాధ్యాయులుగా ముద్దం దివ్య, పాండవుల వరుణ్ తేజ, మామునూరి అర్జున్, మామునూరి ప్రబాన్, జినుక రిషి, అర్షం హేమశ్రీ వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఓని స్వప్న మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. తరగతి గదిలోకి వెళ్లి చిన్నపిల్లలు పాఠాలు చెప్పడం ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వలుగుల రవికిరణ్, వెంకట్ రాంరెడ్డి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్

*బచ్చన్నపేట, మార్చి13 ప్రభాతవార్త :*



మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కోడూరు శివకుమార్‌గౌడ్ చెవిటి రజనీ కాంత్ ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి గాయాలు కాగా బుధవారం ఆయనను పరామర్శించి వైద్యఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తేలు శ్రీనివాస్, పిట్టలబాలరాజు, శివకుమార్, చెవిటి శ్రీకాంత్, పసుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**-పేదింటి పెళ్లికి ఆర్థికసాయం అందించిన శివకుమార్..:**

నిరుపేద కుటుంబమైన కీ.శే.యాట లచ్చయ్య-లక్ష్మి దంపతుల కఉమార్తె దివ్య-జీడి శివాజీ వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కోడూరి శివకుమార్, వంచ వెంకట్‌రెడ్డి, వేముల లక్ష్మణ్, లింగాల శ్యామ్‌సుందరరెడ్డి, కలకుట్ల గని,నర్సింహాచారి, బాలరాజు, కనకయ్య, రమేష్, పిట్టల బాలరాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తులను పూర్తిస్థాయిలో నిషేదించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి13,ప్రభాతవార్త

పొగాకు ఉత్పత్తులను పూర్తిస్థాయిలో నిషేదించాలని సామాజిక వేత్త, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. స్మోకింగ్‌డే సందర్భంగా బుధవారం మున్సిపాలిటి పరిధిలోని హైమాగార్డెన్‌లో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వ్యంలో కాలనీ అధ్యక్షుడు వంకాయలపాటి లెనిన్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కురవి జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డితో కలసి హాజరై వారు




మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే ప్రకారం 22శాతం పురుషులు, 6శాతం స్త్రీలు దుమపానం సేవిస్తున్నారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 8లక్షల మంది పొగాకు ప్రియులు ఉన్నారని బహిరంగ ప్రదేశాల్లో దుమపానం నిషేదంను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. అనంతరం దూమపాన వస్తువులైన సిగరెట్లు, బీడిలు, పాన్‌పరాక్, గుట్కాలను తగులబెట్టి నాశనం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, నవీన్‌కుమార్‌రెడ్డి, ఆరోగ్యమిత్ర సంస్థ ప్రతినిధి సహజ, జంగిలి రాఘవేంద్రరావు, కోటేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వార్షిక పరీక్షల్లో భయం వీడాలి

### -వాసవిక్లబ్ మండల అధ్యక్షుడు వెంకన్న

మరిపెడ,మార్చి13,ప్రభాతవార్త



పదొవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలపై ఉన్న భయాన్ని వీడాలని వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు గర్రెపల్లి వెంకన్న విద్యార్థులకు సూచించారు. బుధవారం మండలంలోని గుండెపుడి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 50మంది పదొవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. చెడు మార్గాలను వీడి మంచి మార్గాల్లో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ఉల్లి విజయ్‌కుమార్, కోశాధికారి కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గర్రెపల్లి నగేష్, బోనగిరి సురేష్, వంగపల్లి భరత్, ఉల్లి శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ వంగవీటి భద్రయ్య, జోన్ చైర్మన్ ఉప్పల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి

### -వస్తువుల కొనుగోలు విషయంలో తప్పనిసరిగా రషీదు తీసుకోవాలి

మహబూబాబాద్,మార్చి13,ప్రభాతవార్త




విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి బాధ్యులు మైస శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంలో వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు రషీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. వ్యాపార ప్రకటనలను చూసి మోసపోవద్దన్నారు. విద్యార్థులకు వినియోగదారుల హక్కులు, విధులను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయుడు గుగులోతు కిషన్‌నాయక్, సురేందర్, డిసిఐసి బాధ్యులు వి.సుధాకర్, ఎస్.కె జాని, ఉపాద్యాయులు శంకర్, రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

చెన్నారావుపేట, మార్చి 13, ప్రభాతవార్త



విద్యుత్ షాక్ తగిలి పశువు మృతి చెందిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బుధవారం నెలకొంది. గ్రామానికి చెందిన రామగుని రవి పశువుల మేపడానికి వెళ్లిన క్రమంలో విద్యుత్ వైరు తగిలి దున్నకుర్రపోతూ చనిపోవడం జరిగింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగింది అని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నర్సంపేట, మార్చి 13, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని వినియోగదారుల కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకొని మహిళా సంఘాలు, వినియోగదారుల సంఘాలు,స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో జరుపుకున్నారు.సభకు అధ్యక్షురాలుగా మైస వసంత ఉండగా ముఖ్య అతిథిగా హాజరైన మహిళా సమస్వయ సమితి అధ్యక్షురాలు చిలువేరు రజినీ భారతి మాట్లాడుతూ సమాజంలో పెను మార్పులు జరుగుతున్నాయి.ప్రభుత్వాలు దిశ,పోక్సో లాంటి ఎన్ని కఠినమైన చట్టాలు తెచ్చినా స్త్రీకి రక్షణ లేకుండా పోతున్నదని అన్నారు.చట్టాలు ఎండమావుల్లాగానే ఉండి లొసుగులతో శిక్షలు పడకుండా నేరస్తులు తప్పించుకుంటున్నారు.అమ్మాయిలు చట్టాలు,టోల్ ఫ్రీ నంబర్లు 181, 1098, 1930 గురించి తెలుసుకొని ఆపద సమయంలో వాటిని వినియోగించుకొని రక్షించుకోవాలని సూచించారు.ఆర్థిక స్వావలంబలలో స్త్రీలు బ్యాంకులను ఎప్పుడో మించిపోయినారు వారి పొదుపు విషయంలో గాని తీసుకున్న అప్పులు చెల్లించడంలో గాని మహిళలకు తిరుగు లేదని బ్యాంకులే గౌరవిస్తున్నాయని అన్నారు.ఒక రకంగా చెప్పాలంటే బ్యాంకులకు పోటీ బ్యాంకులుగా పోటీతత్వంగా మారియపోయాయి.సమాజంలో ఆర్థిక పురోగతికి ప్రతి కుటుంబం క్రమశిక్షణగా మెదలడానికి స్త్రీలే మూలస్థంబాలై సమాజాన్ని రాష్ట్రాలను దేశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.తర్వాత రాష్ట్ర అంగన్వాడీల రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి మాట్లాడుతూ స్త్రీలు జనాభాలో సగం ఆకాశంలో సగం ఉన్నప్పటికీ దామాషా ప్రకారం చట్టసభల్లో ఉద్యోగాల్లో ఎక్కడా కూడా సరైన రిజర్వేషన్లు అమలు కావడం లేదన్నారు. స్త్రీలకు అవార్డులు ప్రకటించారు.మొదటి అవార్డు నర్సంపేట ఆర్డిఓ కాసుల కృష్ణవేణికి రేజీనా చిన్నప్పకి మూడవ అవార్డు రాష్ట్ర మహిళా వినియోగదారుల ఉపాధ్యక్షురాలు పైసా వసంతలకు ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల క్యాట్కో ఉపాధ్యక్షులు డాక్టర్ ఠాకూర్ రతన్ సింగ్, ఓరుగల్లు వినియోగదారుల కౌన్సిల్ అధ్యక్షులు చీరాల యుగంధర్, జిల్లా డీసీఐసీ అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, ఈగ సత్యనారాయణ సారంగం, మహిళా నాయకులు అధికారులు జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రావణి, ప్రభుత్వ డాక్టర్ స్వేహ, ఆవుల విజయ, గుర్రపు అరుణ, ఆడెపు రమాదేవి, కొయ్యడి సరళ, ఖాజాబీ, మల్లెల సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### -రూపాయలు 25వేలు ఆర్థిక సహాయం

దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త



మండలంలోని గిర్నిబావికి చెందిన రాయపూరి నర్సయ్య ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైంది. బుధవారం బాధిత కుటుంబాన్ని ఎంఎస్ చిత్ర మిశ్రా ఐ.ఏ.ఎస్ ఐటిడిఏ ఏటూరు నాగారం తక్షణమే ఆర్థిక సహాయం కింద ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా రూపాయలు 25వేల చెక్కును అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.వసంతరావు స్టాటిస్టికల్ ఆఫీసర్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం ఎలా జరిగింది వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## గార్ల రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషిచేయాలని వినతి

గార్ల, మార్చి13 ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా గార్లరైల్వేస్టేషన్ అభివృద్ధితో పాటు పలుఎక్స్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదలకు కృషిచేయాలని రైల్వే జనరల్ మేనేజర్‌ను మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాళోత్ కవితతో కలిసి కోరారు. పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నిలుపుదల, రైల్వేస్టేషన్ అభివృద్ధి చేయాలని గార్లరైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటి బుధవారం ఎంపి మాళోత్ కవిత ఆద్వర్యంలో రైల్వే జనరల్‌మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా వినతిపత్రం అందించి గార్ల రైల్వేస్టేషన్‌లో శాతవాహన, ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదల చేయాలని, రెండు ప్లాట్‌ఫాంలను పెంచాలని, స్టేషన్‌లో డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేసి ప్రయాణికులకు సౌకర్యాలను పెంచి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గార్లమండల అభివృద్ధికి, రైల్వేస్టేషన్ అభివృద్ధికి తమవంతు కృషిచేస్తు సహకరిస్తున్న ఎంపి కవితకు, రైల్వేజిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటి నాయకులు పానుగంటి రాధాకృష్ణ, ఎంఎ జలీల్, బుడిగే మురళిగౌడ్, గంజి ఈశ్వరలింగం, రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు మాళోత్ లాల్‌సింగ్, బాదం రాజేష్, సోమ్లానాయక్, కుంగ్‌ఫూ కరాటేశ్రీను, దాశరథి రాము, తదితరులున్నారు.

## ప్రత్యేక వైద్యశిభిరం


గార్ల, మార్చి13 ప్రభాతవార్త:



మండలంలో ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిథిలోని పెద్దకిష్టాపురం గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ ఆద్వర్యంలో బుధవారం ప్రత్యేక వైద్యశిభిరం ఏర్పాటు చేసి రోగులకు వైద్యం అందించారు. గ్రామంలో జ్వరాల భారినపడి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని ప్రత్యేక వైద్యశిభిరం ఏర్పాటు చేసి ఈసందర్భంగా వైద్యసిబ్బందితో కలిసి విషజ్వరాలు, డయేరియా, ఇతర సమస్యలతో బాధపడుతున్న 63మందికి పైగా రోగులను పరిక్షీంచి, 5రక్తనమునాలు సేకరించి జిల్లా ఆసుపత్రికి పంపించడం జరిగిందని డాక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు. రోగులకు మందులు అందించి, విషజ్వరాల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు గ్రామస్తులకు వివరించి అవగాహన కల్పించారు. వెంటనే స్పందించి వైద్యశిభిరం ఏర్పాటుచేసి సకాలంలో వైద్యం అందించినందుకు నాయకులు, గ్రామస్తులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ నవీన్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పి నవ్య, రజిత, నందిని, సిహెచ్‌ఓ అధికారి సక్కుబాయి, హెచ్ఈఓ అధికారి శ్రీహరి, సూపర్‌వైజర్లు రాధాకృష్ణ, పద్మ, ఏఎన్ఎం కామేశ్వరి, లక్ష్మీ, ఆశాలు రాధా, శాంతి, వీరమ్మ, ఆమని, లక్ష్మీ, గ్రామపంచాయితీ అధికారులు, గ్రామనాయకులు, గ్రామస్తులు, తదితరులున్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, మార్చి 13, ప్రభాతవార్త



మండలంలోని మైసపల్లి గ్రామానికి చెందిన ఎలకంటి సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మృతురాలి కుటుంబాన్ని కుమారుడు రాంబాబును నాయిబ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఎలా మృతి చెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. దుగ్గొండి నాయిబ్రాహ్మణ సేవ సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి, సుధాకర్, కార్యదర్శి పుట్టపాక రాజేందర్, ఉపాధ్యక్షులు యాదగిరి, రాములు, శ్రీరాముల సంపత్, కోశాధికారి యాదగిరి, మధు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటిపై దుష్ప్రచారం మానుకోవాలి

## మతిభ్రమించి మాట్లాడుతున్న ఎర్రబెల్లి

తొర్రూరు,మార్చి 13,(ప్రభాతవార్త

అధికారం కోల్పోయిన అధికారంలో ఉన్నట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ విమర్శించారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లతో కలిసి సంతోష్ మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై అవగాహన లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి అనడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు.అధికారంలో ఉన్నామనే మత్తులో ఎర్రబెల్లి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.ఓడిపోయిన ఎర్రబెల్లి పనులు ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు.ఎర్రబెల్లిని పాలకుర్తి ప్రజలు ఓడించి పర్వతగిరికి పంపించారని,పాలకుర్తిలో వచ్చి మాట్లాడే హక్కు ఎర్రబెల్లికి లేదన్నారు.సాగునీటి విడుదలపై బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ఆరోపణలు సరైనది కాదన్నారు.వ్యవసాయానికి చివరి ఆయ కట్టు వరకు రాష్ట్ర ప్రభుత్వం



సాగునీరు అందిస్తుందని,తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వ్యవసాయ రంగానికి,ఆరుతడి పంటలకు నిరాటంకంగా నీటిని అందించడం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సాగునీరు అందించేందుకు ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులు,రాష్ట్ర ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మాట్లాడి సాగునీటి ని విడుదల చేయించినట్లు తెలిపారు.రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని,అసత్య ప్రచారాలు,ఆ వాస్తవ ఆరోపణలతో ప్రజాభిమానం పొందలేరని తెలిపారు.రైతా ంగాన్ని మోసగించారు .కాబట్టే బీఆర్ఎస్ను తిర స్కరించిన గుర్తు చేశారు.నియోజక వర్గ రైతాంగ సమస్యలపై ఎమ్మెల్యే ఎన్ఎస్సి రెడ్డి,పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు అహర్నిశలు పాటు పడుతున్నారని తెలిపారు.ఈ సమావేశంలో తొర్రూరు మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్,ధారావత్ సోమన్న,తాళ్లపెల్లి బిక్షం గౌడ్,జాటోత్ రవి నాయక్,ధర్మారపు మహేందం ,అరవింద్, సురేందర్,గుంజి నరసింహులు,వెలుగు మహేశ్వరి ,జాటోత్ రామ్‌లాల్ ,నరేష్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మల్హర్ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం..

## -ఐటీ, పరిశ్రమలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
## -పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

మల్హర్‌రావు, మార్చి 13, (ప్రభాతవార్త





మల్హర్‌రావు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు మల్హర్‌రావు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేశారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారిగా మండలానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మంత్రి శ్రీధర్‌బాబుకు ఘన స్వాగతం పలికారు. మంత్రి పర్యటనలో భాగంగా మండలకేంద్రమైన తాడిచర్లలో నూతనంగా 65లక్షల వ్యయంతో నిర్మించిన తాసీల్దార్ కార్యాలయాన్ని, మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని కస్తూరిబా వసతి గృహంలో 3కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అదేవిధంగా తాడిచర్ల, మల్లారం గ్రామాలలో 30లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఆరోగ్య సబ్‌సెంటర్లు, 15లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వైద్యాధికారి వసతి గృహమునకు 25లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గ్రంధాలయ భవనానికి, 40లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మోటాప్రపై కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాపురం భూనిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీలో నాలుగు కోట్ల వ్యయంతో నిర్మించిన వివిధ భవనాలు, 60లక్షల వ్యయంతో విద్యుత్ ఆధునీకరణ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయంలో వెనుకబడిన అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని, మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎంపిపి చింతపల్లి మలహల్ రావు, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, తాసీల్దార్ రవికుమార్, జిల్లా ఎస్సీ సెల అధ్యక్షుడు దండు రమేష్, అదనపు ఎస్పీ నరేష్, కాటారం, భూపాలపల్లి డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, కాటారం, మహదేవపూర్ సిఐలు నాగార్జున రావు, రాజేశ్వరరావు, కొయ్యూరు, కాటారం, మహాముత్తారం ఎస్సైలు వడ్లకొండ నరేష్, మ్యాక అభినవ్, మహేందర్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## నెల్లికుదురు, నర్సింహులపేట, దంతాలపల్లి, పెద్దవంగర,చిన్నగూడూరు,

### సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

నర్సింహులపేట, మార్చి 13, (ప్రభాతవార్త

మండల కేంద్రంలో నేడు ఏర్పాటు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్ పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రపార్టీ పిలుపు మేరకు నేడు మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షురాలు,ఎంపి కవిత,మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌లు పాల్గొంటారని తెలిపారు.పార్టీ కార్యకర్తలు,నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### ఆటవీశాఖ ఆధ్వర్యంలో కుర్చీల బహుకరణ

ఇనుగుర్తి, మార్చి 13, (ప్రభాతవార్త



మండలంలోని మీర్యాతండ ప్రాథమిక పాఠశాలకు ఆటవిశాఖ అధికారులు విసి,ఎండి,టిఎస్ఎఫ్ఓ ఆదేశానుసారం ఆటవి అభివృద్ధి సంస్థ ములుగు డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాలకు 15 కుర్చీలు అందచేశారు.ఈ సందర్భంగా ములుగు డివిజన్ ప్లాంటేషన్ మేనేజర్ కరుణాకర్‌రావు మాట్లాడుతూ....సామాజిక సేవా కార్యక్రమం కింద,కనీస సౌకర్యాల కల్పనలో బాగంగా ఆటవి అభివృద్ధి సంస్థ కృషిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్లాంటేషన్ అధికారి శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ నరేష్,ఎవ్ఎం వీరేందర్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇనుగుర్తి, మార్చి 13, (ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ ఆవుల వీరన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బాధిత కుటుంబానికి ఆటోడ్రైవర్ల సంఘం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు వెంకటసాయిలు,కృష్ణ,ఆవుల యాకయ్య,చిన్న రాజేష్,పప్పుల యాకయ్యలతోపాటు పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

# వరంగల్ ఏసిపిని మర్యాద పూర్వకంగా కలిసిన కేడల ప్రసాద్

పోచమ్మ మైదాన్, మార్చి 13, (ప్రభాతవార్త

అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు (ఏసిపి) లా అండ్ ఆర్డర్ వరంగల్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నందిరామ్ నాయక్‌ను ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న పోలీసులకు ప్రజలు సహాయ సహకారాలు అందిస్తేనే సమాజంలో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఉంటాయన్నారు. ప్రజలు గుట్కా, గంజాయి, జూదం, మట్కా, మద్యపానం, ధూమ పానానికి దూరంగా ఉండాలని అన్నారు. వీటివల్లనే సమాజంలో అసాంఘీక కార్యకలాపాలు అధికం అవడమే కాకుండా యువత నేర ప్రవృత్తి వైపు అడుగులు వేస్తున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యువత వాటికి దూరంగా ఉండకపోతే చట్టం తనపని తాను చేసుకుంటుందని తెలిపారు. ఏసిపి కలిసిన వారిలో పోలేపాక ఏలియా, కలకోట్ల సంజీవ, జవహర్‌లాల్ నెహ్రూ నాయక్, రౌతు శ్రీనివాస్, ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఉన్నారు.



# సహకరించిన అధికారిని సన్మానించిన గ్రామస్తులు

*గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త*

తమకు సాయమందించిన అధికారులను ప్రజలు ఎప్పటికి మర్చిపోరన్నదానికి ఈ సంఘటన ఉదాహరణ. తమ గ్రామానికి ఒకప్పుడు విద్యుత్ సరఫరా సౌకర్యం కల్పించడంలో సహకరించిన ఆ శాఖ అధికారి తమ ప్రాంతానికి బదిలీపై రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను కలిసి సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్న సంఘటన బుధవారం జరిగింది. మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న నేలవంచ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించిన రోజుల్లో తన సహకారం అందించిన ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట డిఇగా పని చేసిన పి విజయ్ ఇటీవల మహబూబాబాద్ డిఇగా బదిలీపై వచ్చి భాధ్యతలు చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న నేలవంచ గ్రామస్తులు అక్కడి యువ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆయనను కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. తమకు చేసిన సహాయానికి ఆయనకు మరోమారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మూతి



భద్రి మాట్లాడుతూ ఏశాఖలో ఉన్నా ఇలాంటి అధికారులను ప్రజలు మరచిపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మూతి పాపారావు, ఎలుగొండ సురేష్, ఈసం శ్రీను, వెంకన్న, అనిల్, ప్రశాంత్, శ్రీనాధ్, రమేష్ పాల్గొన్నారు.

# ఆపదలో షీ టీం సేవలు వినియోగించుకోవాలి

*గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త*

ఆపద సమయంలో మహిళలు షీ టీం సేవలను వినియోగించుకోవాలని మానుకోట షీ టీం ఎస్ఐ సునంద సూచించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం షీ టీం సేవలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సునంద మాట్లాడుతూ మహిళలకు ఏ సమయంలో ఏ ఇబ్బందులు, ఆపదలు ఎదురైనా ఏమాత్రం భయపడకుండా డయల్ 100 ద్వారా షీ టీంను సంప్రదించవచ్చని, తద్వారా వారు తమ సమస్య నుండి బయట పడవచ్చని తెలిపారు. చిన్న వయసులో ఉన్న ఆడ పిల్లలకు వారి తల్లిదండ్రులు విధిగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించాలన్నారు. ఆత్మరక్షణకు అవసరమైన విద్యలు నేర్పించాలన్నారు. సోషల్ మీడియాను వాడుతున్నవారు అప్రమత్తంగా ఉండాలని, వేధింపులు, సైబర్ క్రైం బారిన పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. షీ టీంను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానం, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రాంలను ఉపయోగించుకోవాలని సూచించారు. మానవ అక్రమ వివాహ రవాణా, సైబర్, ఫోక్సో వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. బాలికలు, మహిళలు తమ వ్యక్తిగత విషయాలను, ఫోటోలను ఎట్టి పరిస్థితుల్లో సోషల్‌మీడియా ద్వారా





ఇతరులకు షేర్ చేయవద్దని, ఒకవేళ అలాంటివాటికి సంబంధించి ఏమైనా వేధింపులు ఎదురైతే భయపడకుండా షీ టీంకు ఫిర్యాదు చేయాలన్నారు. భాధితురాలు షీటీం కార్యాలయానికి రాలేని పరిస్థితి ఉంటే షీటీం సభ్యులే వారి వద్దకు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఎస్ఓ సునిత, ఎఎస్ఐ ఆనందం, బ్లూకోట్ పిసిలు ఎం శివకుమార్, ఎస్ అమృనాయక్, షీటీం పిసిలు పార్వతి, ఎహెచ్‌టియు శారద, భరోసా పిసిలు రేణుక, జయశ్రీ పాల్గొన్నారు.

# ఇబ్బందికరంగా మురికి కాలువ, లెవలింగ్ లేక నిలుస్తున్న నీరు

### దోమలు దుర్గంధంతో ఇక్కట్లుకల్వర్టుకు అడ్డంగా భగీరథ పైపులైన్‌పట్టించుకోని అధికారులు

*కేసముద్రం, మార్చి 13, ప్రభాతవార్త*

కేసముద్రం మార్కెట్ సమీపంలో మురికి కాలువలో నీరు ఎటు ప్రవహించకుండా నిలిచిపోవడంతో కొద్దిరోజులుగా చుట్టుపక్కల ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొని ఉంది. గిర్నితండా నుండి మార్కెట్ రోడ్డు మీదుగా పెద్దాయి చెరువు వరకు ఈ కాలువ ఉంటుంది. వరద కాలువగా రికార్డులలో ఉండగా ప్రస్తుతం వరద లేకపోవడంతో మురికి కాలువగా దీనిని వాడుతున్నారు. ఈ కాలువను కొన్ని సంవత్సరాల క్రితం ఒక నాయకుడు కాంట్రాక్టుకు తీసుకొని నిర్మాణం చేసాడు. ఆ సమయంలో కాలువ లెవలింగ్ సరిగా చేయకపోవడం వల్ల నీరు ఎటు వెళ్లకుండా నిలిచిపోతున్నది. దీంతో కొంతమంది కాలువను మరోవైపు మళ్లించేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ధ్వంసం చేసి మురికి నీటిని పెద్దమిల్లు వెనుకవైపున ఉన్న ఖాళీస్థలంలోకి వెళ్లే విధంగా చేసారు. ప్రస్తుతం ఆ ఖాళీ స్థలాన్ని ఇళ్ల ప్లాట్లుగా చేసి విక్రయించడంతో వాటిని కొన్నవారు వారి స్థలంలోకి మురికినీరు రాకుండా కాలువకు ఏర్పాటు చేసిన గండిని పూడ్చివేసారు. దీంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. మురికినీరంతా మార్కెట్ మెయిన్‌రోడ్డులో



ఉన్న కల్వర్టు వద్దనే నిలిచిపోతున్నది. దీనికి తోడు కొన్ని సంవత్సరాల క్రితం కల్వర్టుకు అడ్డంగా మిషన్ భగీరథ పైపులైన్ వేసి వదిలిపెట్టడంతో అది అడ్డుగా ఉండి మురికినీరు పూర్తిగా ఆ ప్రాంతంలోనే నిలిచపోతోంది. దీని కారణంగా దోమలు వ్యాప్తి చెందడమే కాకుండా దుర్గంధం వెదజల్లుతుండడంతో ఈ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై గ్రామపంచాయతి అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని మురికి కాలువ ద్వారా ఏర్పడుతున్న ఇబ్బందులను తొలిగించాలని కోరుతున్నారు.

# మేరు కార్పోరేషన్‌తో సమగ్ర అభివృద్ధి

*కేసముద్రం, మార్చి 13, ప్రభాతవార్త*

ప్రభుత్వం ఏర్పాటు చేసిన మేరు కార్పోరేషన్ ద్వారా రాష్ట్రంలోని మేరు కులస్తుల సమగ్ర అభివృద్ధికి ప్రయోజనం చేకూరుతుందని మేరు సంఘం మండల అధ్యక్షుడు రాయబారపు హరికృష్ణ, కార్యదర్శి అడప రాజు అన్నారు. మేరు కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం పట్టణంలోని జ్యోతిరావుపూలే సెంటర్‌లో మేరు సంఘం ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్న ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. అనంతరం మిఠాయిలను పంచిపెట్టారు. అంతకుముందు అంబేడ్కర్ సెంటర్ నుండి పూలే సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మేరు కులస్తులను ఆర్థికంగా ఆదుకోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కీర్తి సురేందర్, వెన్ను భిక్షపతి, రాయబారపు సురేందర్, కీర్తి కొమురయ్య, శీలం లింగమూర్తి, గట్ల భిక్షపతి, రామగిరి శ్రీనివాస్, కొత్తకొండ యాదగిరి, కీర్తి సమ్మయ్య, రామగిరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






# పొనుగోడు పాఠశాలలో స్వయంపాలన

*గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త*



మండలంలోని పొనుగోడు జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం స్వయంపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈమేరకు పాఠశాల విద్యార్థులు పలువురు ఉపాధ్యాయుల అవతారమెత్తి ఉత్సాహంగా తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధించారు. అదే విధంగా ఈ సంవత్సరం ఈ పాఠశాల నుండి ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం కూడా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా, విద్యాశాఖ అధికారులుగా వ్యవహరించి తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రజిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గంగమ్మ గుడిలో చోరీ

*గూడూరు, మార్చి 13, ప్రభాతవార్త*



గూడూరు పట్టణంలోని పాకాల వాగు ఒడ్డున ఉన్న గంగమ్మ గుడిలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. గూడూరు-నెక్కొండ ప్రధాన రహదారి పక్కనే పాకాలవాగు వంతెన వద్ద ఉన్న గంగమ్మ ఆలయం తలుపుల తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు ఆలయంలో ఉన్న హుండీని అపహరించారు. ఆలయం ఎదురుగా ఉన్న భారీ వృక్షం వద్ద హుండీని పగులగొట్టి అందులో నగదు తీసుకొని హుండీని అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. ఈ సంఘటనపై ఆలయ కమిటి సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# విద్యార్థులకు పరీక్షాప్యాడ్స్ అందజేత

*కేసముద్రం, మార్చి 13, ప్రభాతవార్త*

విలేజి కేసముద్రం ఉన్నత పాఠశాల నుండి ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్‌లు, కిట్లు పంపిణి చేసారు. ఈమేరకు బుధవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు వీటిని పంపిణి చేసారు. సమ్మయ్యగౌడ్ చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కొత్త జగన్మోహన్‌రెడ్డి, సామల నర్సయ్య, కత్తెరశాల శ్రీనివాస్, మాసాడి శ్రీను, చిట్ట సంపత్, రాజు, రఘోత్తంరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.



# పెంబర్తి వద్ద ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి :

ఉన్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీజేపీలో చేరేందుకు నిర్ణయం తీసుకుని కాజీపేట ప్రశాంత్‌నగర్‌లోని తన నివాసం వద్ద ప్రెస్‌మీట్ పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సంఘటనపై విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌వద్దకు వచ్చి హరీష్‌రావుతో మాట్లాడుదామని బుజ్జగించేందుకు అక్కడినుంచి హైదరాబాద్‌కు మాజీమంత్రి దయాకర్‌రావు వాహనంలో తీసుకెళ్లతుండగా విషయం తెలుసుకున్న హన్మకొండ బీజేపీ అధ్యక్షురాలు రావుపద్మ జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డికి సమాచారం అందించడంతో కార్యకర్తలతో కలిసి జనగామ జిల్లా పెంబర్తి కమాన్ వద్దకు చేరుకున్న దశమంత్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీమంత్రి దయాకర్‌రావు వాహనంలో కూర్చున్న మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను వాహనం నుంచి దిగాలని బీజేపీ కార్యకర్తలు నినాదాలతో అడ్డుకున్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌నాయకుల తోపు లాటలతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈసందర్భంగా వాహనంలో ఉన్న ఆరూరి రమేష్‌ను బీజేపీ కార్యకర్తలకు బయటకు లాగారు. ఈసంఘ టనలో బీఆర్ఎస్ నాయకులు బీజేపీ నాయకుల మధ్య ఆరూరి రమేష్‌ను కిందికి దించే ప్రయత్నంలో అతడి చొక్కా చిరిగి పోయింది. అనంతరం బీజేపీ నాయకులు కేంద్ర సహాయమంత్రి కిషన్‌రెడ్డికి ఫోన్‌చేసి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో మాట్లాడించడంతో బీజేపీలోనే ఉంటానని, హరీష్



రావును కలిసి మాట్లాడి వస్తానని చెప్పివెళ్లడంతో అంతా సద్దు మణిగింది. కాగా, హైదరాబాద్‌కు వెళ్లిన ఆరూరి రమేష్ అక్కడ బీఆర్ఎస్ పార్టీ అధినాయకులు బుజ్జగించి నచ్చచెప్పడంతో మనసు మార్చుకుని బీఆర్ఎస్‌పార్టీలోనే కొనసాగుతానని, తాను బీజేపీనేత అమిత్‌షాను కలువలేదని, కార్యకర్తలను మాత్రమే కలిసానని వెల్లడించడం గమనార్హం.

# అరూరి.. హైడ్రామా

**వెళ్లొద్దని గులాబీ.. ఉండొద్దని కమలం**

**హనుమకొండలో హైటెన్షన్**

**పార్టీ మార్పుపై దాగుడుమూతలు**

**రోజుకోరకంగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఎపిసోడ్**

**బీఆర్ఎస్‌లోనే ఉంటానని రమేష్ స్పష్టం**

**ఎట్టకేలకు వీడిన ఉత్కంఠ**

వరంగల్, ప్రభాతవార్త :

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అరూరి రమేష్ ఇంటి వద్ద బుధవారం హైడ్రామా జరిగింది. ఆయన బీజేపీకి వెళ్తున్నాడని ప్రచారం జరగడంతో హనుమకొండలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.. అంతలోనే అక్కడికి బీఆర్ఎస్ నేతలు వెళ్లారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్, సీనియర్ నాయకుడు నాగుర్ల వెంకటేశ్వర్లు ఆయనను బుజ్జగించేందుకు ప్రయత్నం చేశారు. ఇంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కూడా అక్కడికి చేరుకుని చర్చలు జరిపారు. అక్కడి నుంచి అతడిని తీసుకుని నేరుగా వాహనాల్లో ఎక్కించుకుని హైదరాబాద్ వైపు వెళ్లారు. ఈ సమయంలో అరూరి ఇంటి వద్ద బీఆర్ఎస్, బీజేపీ శ్రేణుల పెద్దగా మొహరించాడంతోన అంతా హైటెన్షన్ వాతావరణం కనిపించింది. అరూరిని ఆయన అభిమానులు, బీజేపీ శ్రేణులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు.

**అడ్డుకున్న రావు పద్మ..**

ఇదే సమయంలో హనుమకొండ బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ , నాయకుడు అభినవ్‌భాస్కర్ కూడా అరూరి ఇంటికి రావడంతో అక్కడ వాతావరణం ఒక్క సారి వేడెక్కింది. అరూరిని బలవంతంగా తీసుకెళ్లడం తగదని వారు వారించారు. అక్కడి నుంచి ఎర్రబెల్లి వాహనంలో హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా జనగామ జిల్లా పెంబర్తి సమీపంలో బీజేపీ శ్రేణులు, అభిమానులు వారిని అడ్డుకున్నారు. వారు రోడ్డుపై బైఠాయించడంతో పాటు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో తీవ్ర పెనుగులాట జరిగింది. వీళ్ల బయటకు లాగడం.. వారు లోపల ఉండాలని బలవంతంగా కూర్చోబెట్టడంతో ఈ క్రమంలో అరూరి చొక్కా చిరిగిపోయింది. అయితే బీఆర్ఎస్ నేతలు పట్టువీడవకుండా అరూరి రమేష్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లారు..

**పార్టీ మారడం లేదు : అరూరి.**

తాను పార్టీ మారడం లేదని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. కేంద్ర మంత్రి అమిత్‌షాను కలువలేదని తెలిపారు. నన్ను ఎవరూ బలవంతంగా తీసుకెళ్లలేదని వివరణ ఇచ్చారు. కాగా, ఆయన హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి బీఆర్ఎస్ నేతలతో కలిసి అరూరి రమేష్ చేరుకుని భేటీ అయ్యారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు చర్చించారు. బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కడియం శ్రీహరి, మధుసూదనచారి, వసునూరి దయాకర్‌రావు, అరూరి రమేష్ తదితర కీలకనేతలు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి :

అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 18నుంచి ఏప్రిల్ 2వరకు జరిగే పదవ తరగతి పరీఓలకు 41 సెంటర్లలో బాలురు 3,138, బాలికలు 3,560 మొత్తం 6,698మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సెల్‌ఫోన్లు పరీక్షా కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. అలాగే 144సెక్షన్ అమలులో ఉంటుందనితెలిపారు. పరీక్షా కేంద్రాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీరు,టాయిలెట్స్ సౌకర్యం వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్‌తో వెహికిల్‌లో మాత్రమే పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతీ సెంటర్‌కు ఇద్దరు ఏఎస్ఐలు, ఒక సబ్ సెంట్రీతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు కాంపౌండ్‌వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతీ పరీక్షాకేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశాలను నియమించా లన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమయానికి పరీక్షా కేంద్రాలకు వచ్చే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. తప్పనిసరిగా సీసీకెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు సందేహాల నివృత్తికి 6304062768 కంట్రోల్ రూం నంబర్‌లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ దామోదర్‌రెడ్డి, డీపీవో రంగాచారి, డీఈవో రాము, విద్యుత్ ఎస్ఈ కొండల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్**

మరిపెడ,మార్చి13,(ప్రభాతవార్త)



త్వరలో జరుగబోయే ఎంపి, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అధికా రులను ఆదేశించారు. బుధవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను, ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఎస్పై హతిరామ్‌తో కలసి పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీం, లాకప్ రూమ్‌లను పరిశీలించారు. అదేవిధంగా కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్‌లో రికార్డుల భద్రపరిచే 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్‌ను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పై ఎస్.కె తాహెర్‌బాబా, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్,మార్చి13,(ప్రభాతవార్త)



మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఒప్పంద ప్రతిపాదికన ఉద్యోగాల భర్తికి వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన అర్హులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకో వాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళా శాలలో ప్రొఫెసర్-6, అసోసియేట్ ప్రొఫెసర్-22, అసిస్టెంట్ ప్రొఫెసర్స్-12, ట్యూటర్స్-29, సీనియర్ రెసిడెంట్స్-27 పోస్టులు ఉన్నా యన్నారు. ఈ నెల 16న ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 31వరకు 69లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. పూర్తి వివరాలకు జీఎంసి మహబూబాబాద్.ఒఆర్‌జి వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

## గ్రామాలభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించాలి**

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా.దనసరి అనసూయ**

ములుగు, మార్చి 13, (ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల భివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు నియోజ వర్గంలోని పెద్దాపూర్, గుర్రంపేట, భౌసింగ్ పల్లె, సుబ్బక్కపల్లె గ్రామాలలో రూ. 2 కోట్ల 34 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు బుధవారం కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అమలు చేస్తున్నామని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకంలో రూ. 10 లక్షల వరకు నిరుపేదలకు రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు వడ్డీలేని రుణాలు అమలు చేస్తున్నామని అన్నారు. పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, సూర్యా నారా యణ, ఎమ్మీ. సుక్కు, బండి శ్రీనివాస్, మిల్కూరి ఐలయ్య, బొడిగె సదయ్య పాల్గొన్నారు.